

బంతిపూల వనంలో గంజాయి మొక్కలు

2లో

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఆదివారం | 01 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 146 | పేజీలు : 12 | వెల : 5/-



## సుప్రీం మార్గదర్శకాలు
# సిట్ ఉల్లంఘన

- నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు
- అయినా మీకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ
- ఉల్లంఘనకు పాల్పడ్డారని ఘాటు విమర్శలు
- ఎసిపికి తనను విచారించే అధికారమే లేదు

**జూబ్లీహిల్స్ ఎసిపికి మాజీ సిఎం కెసిఆర్ లేఖ**

**నేటి విచారణకు అందుబాటులో ఉంటానని గులాబీ బాస్ వెల్లడి**

**హైదరాబాద్- నీలగిరివార్త:**

జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీం కోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని

మిగతా 2వ పేజీలో...



# వచ్చిన దారిలోనే..

- సమ్మక్క, సారలమ్మల వనప్రవేశం
- చిలకలగుట్టుకు సమ్మక్క చేరవేత
- కన్నెపల్లికి సారలమ్మ తరలింపు
- ఊరట్టం గ్రామానికి జంపన్న
- పూనుగొండ్లకేగిన పగిడిద్దరాజు
- స్వస్థలికి బయలెల్లిన గోవిందరాజు
- తిరుగు పయనంలో భక్తజనులు
- ముగిసిన ఆదివాసీ మహాజాతర
- నేడు, రేపు ఖాళీకానున్న మేడారం
- పారిశుద్ధ్య పనులు ఇక ముమ్మరం

**మేడారం(ములుగు) - నీలగిరివార్త :**

మేడారం జాతర ముగిసింది. వనదేవతల వనప్రవేశంతో తెలంగాణ కుంభమేళకు తెరపడింది. నాలుగు రోజుల పాటు వైభవంగా సాగిన జాతర పరిసమాప్తమైంది. సమ్మక్క.. సారలమ్మను ఎక్కడి నుంచి తీసుకొచ్చారో అక్కడికి తరలించారు. శనివారం సాయంత్రం గద్దెల వద్ద మరోసారి పూజలు ఆచరించిన వడ్డేలు.. సమ్మక్కను చిలకలగుట్టుకు, సారలమ్మను కన్నెపల్లికి, అలాగే జంపన్న, గోవిందరాజు, పగిడిద్దరాజును వారివారి ఆలయాలకు తోడ్కొని వెళ్లారు. ఈ ఘట్టంతో మహాజాతర ముగిసినట్టయింది. ఈ నెల 28న బుధవారం సారలమ్మ రాకతో ప్రారంభమైన.. మరుసటి రోజు

మిగతా 2వ పేజీలో...

# నేడే కేంద్ర బడ్జెట్

- ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం ప్రారంభం
- పద్దు ప్రవేశ పెట్టనున్న నిర్మలా సీతారామన్
- ఆదాయపు పన్ను టారిఫ్ పైనే అందరి చూపు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**




కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చున్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశపెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు

మిగతా 2వ పేజీలో...

# బిల్‌గేట్స్‌కు సెక్స్ వ్యాధులు?

- రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు
- ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం వెల్లడి
- తీవ్రంగా ఖండించిన బిల్‌గేట్స్ బృందం

**న్యూయార్క్:**



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు సంబంధించి ఓ సంచలన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. రష్యన్ అమ్మాయిలతో బిల్‌గేట్స్‌కు లైంగిక సంబంధాలు ఉన్నాయని, అందువల్లే ఆయన సుఖ వ్యాధుల బారిన పడ్డారనే ఆరోపణ బయటకు వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తోన్న ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం విచారణకు సంబంధించి 30 లక్షల పేజీలను అమెరికా న్యాయశాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. 2013లో తనకు తాను రాసుకున్న ఈ-మెయిల్‌లో ఎప్‌స్టీన్ ఈ విషయాన్ని ప్రస్తావించినట్టు సమాచారం. రష్యా అమ్మాయిలతో గేట్స్ శృంగార సంబంధాలు సాగించారని, ఫలితంగా ఆయన లైంగిక వ్యాధుల

మిగతా 2వ పేజీలో...



## మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా సునేత్రా పవార్

- శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక
- ముంబై లోక్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం
- అభినందనలు తెలిపిన ప్రధాని నరేంద్రమోదీ
- ప్రమాణోత్సవానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె

2లో

# సీఎం చేతిలో కీలుబొమ్మలా సిట్

- కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు
- పోలీసుల అత్యుత్సాహం ఎవరి సంతోషం కోసం?
- తెలంగాణ రాష్ట్రం సాధించిన పెద్దాయననే అవమానిస్తారా
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ ఉప నేత కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వ-యంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు

మిగతా 2వ పేజీలో...




**నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు**

2లో




## జిహెచ్ఎంసి బడ్జెట్‌కు ఆమోదం

- రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన
- ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం

2లో

# గెలుపు గుర్రాలకే పార్టీ టిక్కెట్లు

- స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ
- రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి
- కాంగ్రెస్ నేతలకు రేవంత్ సూచన

**హైదరాబాద్- నీలగిరివార్త :**



మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు

మిగతా 2వ పేజీలో...

# రాష్ట్రాన్ని ఐదేళ్లు పీడించిన జగన్

- పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు
- అందుకోసం 700 కోట్లు తగలేశారు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో నల్లచట్టం
- కుప్పం పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబు

**చిత్తూరు- నీలగిరివార్త :**

ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండోరోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తనపాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలాక్సీ గ్రానైట్‌తో సర్వే రాళ్లు వేశారని, దానిపై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండిపడ్డారు. భూ వివాదాలు

మిగతా 2వ పేజీలో...





## ఏప్రిల్ కల్లా అయోధ్య ఆలయం పూర్తి

- నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా వెల్లడి
- రూ.1900 కోట్ల అంచనాతో సాగుతున్న నిర్మాణ పనులు

2లో

## కరీంనగర్ మేయర్ సీటు మాదే

- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా

2లో

నీలగిరి వార్త
ఆదివారం
01 ఫిబ్రవరి 2026

# మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా సునేత్రా పవార్



**ముంబై :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణ-స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్య మంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు. విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు.

# ఏప్రిల్ కల్లా అయోధ్య ఆలయం పూర్తి

### నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా



**అయోధ్య :** ఉత్తరప్రదేశ్ అయోధ్యలోని రామాలయ నిర్మాణ పనులన్నీ ఏప్రిల్ 30వ తేదీతో పూర్తికానున్నట్టు రామాలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మార్చి 19న అయోధ్యలో పర్యటించనున్నారని, ఇందుకు రాష్ట్రపతి తమ సమ్మతి తెలిపారని చెప్పారు. రూ.1,900 కోట్ల అంచనా వ్యయంతో రామాలయ నిర్మాణం పనులు సాగుతున్నాయి. రామాలయ నిర్మాణ కమిటీతో రెండ్రోజుల పాటు సమావేశమైన అనంతరం నృపేంద్ర మిశ్రా మీడియాతో మాట్లాడుతూ, ఆలయ నిర్మాణ పనులకు ఎల్ అండ్ టీ, టాటా కన్‌స్టలెన్సీలతో మూడేళ్ల కాలానికి ఒప్పందం చేసుకున్నామని, ఏప్రిల్ 30వ తేదీకి నాటికి పనులు పూర్తి అవుతాయని చెప్పారు. ఆ రోజుకు అన్ని పేపర్ వర్క్‌లతో పాటు బిల్ పేమెంట్ ప్రొసీజర్లు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. దాంతో ఆలయం శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ పరిధిలోకి వస్తుందని తెలిపారు. రామాలయ ప్రాజెక్టుకు రూ.1,900 కోట్ల ఖర్చును అంచనా వేయగా, జీఎస్టీతో సహా రూ.1,600 కోట్లు ఇప్పటికే చెల్లించామని మిశ్రా వివరించారు.



# కరీంనగర్ మేయర్ సీటు మాదే

### కేంద్రమంత్రి బండి సంజయ్ ధీమా

**కరీంనగర్- నీలగిరివార్త :** కరీంనగర్ మేయర్‌తో పాటు మూడు చైర్మన్ పీఠాలు తమవేనని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం, కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంచార్జ్‌లు, కన్వీనర్లు, కో కన్వీనర్లు సమావేశంలో బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే మా లక్ష్యం. గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం. గెలిచే అవకాశం లేనిచోట మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లుటిక్కెట్ రాని వారికి నామినేటెడ్, పార్టీ పదవులతో న్యాయం చేస్తాం. తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. తప్పుడు ప్రచారాలు నమ్మకండి. డివిజన్లలో అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని గెలిపించండి' అని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగింది. శనివారం డివిజన్ల వారీగా వచ్చిన నామినేషన్లను వేరు చేసి ఒక్కొక్కటిగా రిటర్నింగ్, సహాయ అధికారులు పరిశీలించారు. మొత్తం 1,257 నామినేషన్లు వచ్చాయి. దీనికి 736 మంది దరఖాస్తు చేశారు.

# రాష్ట్రాన్ని ఐదేళ్లు పీడించిన జగన్

మొదటిపేజీ తరువాయి..

వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత ఘోరమైన చట్టం చేసి తనదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని.. తాము అధికారంలోకి రాగానే రద్దు చేశామని.. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నామని తెలిపారు.. దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. 'ప్రతి నెలా రూ. 2,730 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. పెన్షన్ల కోసం తమిళనాడులో రూ.315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచిం చాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి. ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాలు, విద్యా రంగంలో అమలు చేశా' అని సీఎం చంద్రబాబు వివరించారు.

# బంతిపూల వనంలో గంజాయి మొక్కలు

### దేవాలయ ప్రాంగణలంలో పెంచుతున్న పూజారి

**సంగారెడ్డి- నీలగిరివార్త :** ఆయన ఒక పూజారి. అయితేనేం...ఏకంగా బంతిపూల వనంలో గంజాయి మొక్కలు పెంచాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ బంతిపూల వనంపై రైడ్ చేసి పట్టుకున్నారు.బంతి మొక్కల నడుమ ఉన్న గంజాయి మొక్కలను చూసి ఖంగుతిన్నారు. ఆ గంజాయి మొక్కలు అన్నింటినీ పీకి విలువ కట్టారు. వాటి విలువ సుమారుగా రూ.70 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పంచగం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని దేవాలయం ప్రాంగణంలోగల బంతిపూల మొక్కల్లో పూజారి ఈ గంజాయి మొక్కలను పెంచారు.

### శంషాబాద్‌లో భారీగా గంజాయి స్వాధీనం

**హైదరాబాద్ :** శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు శనివారం మధ్యాహ్నం భారీగా విదేశీ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసిన అధికారులు వారి వద్ద నుంచి రూ. 9.5 కోట్ల విలువైన 27 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీ బ్యాగుల్లో ఉంచి తరలిస్తుండగా పట్టుకున్నారు. నలుగురు విదేశాల నుంచి వచ్చిన నలుగురితో పాటు గంజాయిని తీసుకు వెళ్లేందుకు వచ్చిన మరో ముగ్గురిని డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జిహెచ్ఎంసి బడ్జెట్‌కు ఆమోదం

## రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన.. ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం

**హైదరాబాద్ - నీలగిరివార్త :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మా బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన




సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

# నేడు తెలంగాణలో నిరసనలకు కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్ - నీలగిరివార్త :** సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా కేసీఆర్‌ను వేధిస్తున్నందుకు నిరసనగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు నేతలు నిరసన ప్రదర్శనలు చేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్రమంతటా శాంతియుతంగా ఆందోళనలకు దిగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని సూచించారు. నిరసనల్లో భాగంగా ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీలు నిర్వహించనున్నాయి. నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నారు. ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయనున్నారు. మాజీ మంత్రులు, సీనియర్ నేతలు, పార్టీ శ్రేణులు ఆందోళనల్లో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిరసనలు శాంతియుతంగా చేయాలని, పోలీసులతో ఘర్షణలు వద్దని సూచించారు.




# సీఎం చేతిలో కీలుబొమ్మలా సిట్

మొదటిపేజీ తరువాయి..

పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

# సుప్రీం మార్గదర్గకాలు సిట్ ఉల్లంఘన

మొదటిపేజీ తరువాయి..

ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసలు నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీం కోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశించిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు. 'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్‌మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

# గెలుపు గుర్రాలకే పార్టీ టిక్కెట్లు

మొదటిపేజీ తరువాయి..

సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ 90శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ టార్గెట్ నిర్దేశించారు.

# వచ్చిన దారిలోనే..

మొదటిపేజీ తరువాయి..

గురువారం సమ్మక్క ఆగమనంతో జాతర పతాకస్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. గద్దెలను అధిష్టించిన వనదేవతలను తండోపతండాలుగా తరలివచ్చిన భక్తులు శుక్ర, శనివారాలు దర్శించుకున్నారు. ఎవరికి నచ్చిన విధంగా వారు అడవితల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, శనివారం సాయంత్రం మేడారంలో కొలువుదీరిన ఆదివాసీ ఆరాధ్యదైవాలను వారి సపరివారాన్ని తిరిగి ఆలయాలకు చేర్చారు. వనదేవతలు వనాలకేగిన తర్వాత భక్తులు సైతం మేడారం నుంచి తిరుగుపయనమయ్యారు. వారం రోజులుగా మహానగరాన్ని తలపించిన మేడారం.. ఒకటీరెండు రోజుల్లో మళ్లీ మారుమూల గ్రామంగా మారనుంది.

### నేటి నుంచి జోరుగా పారిశుధ్య పనులు..

జాతర ముగియడంతో ఆదివారం నుంచి జాతరలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగనున్నాయి. దాదాపు నెల రోజులకు పైగా భక్తులు వనదేవతల దర్శనానికి తరలివస్తున్నారు. గడిచిన నాలుగు రోజుల్లో సుమారు కోటికిపైగా భక్తులు మేడారం చేరుకున్నారు. అమ్మవార్లకు సమర్పించిన మొక్కు బంగారం, కొబ్బరికాయలు, ఇతరత్రా ముడుపులతో గద్దెల ప్రాంగణాలు నిండుకున్నాయి. రెండు, మూడు రోజులు విడిది చేసిన భక్తులతో మేడారం పరిసరాలు వ్యర్థాలు పేరుకుపోయాయి. జాతర ముగియడంతో ఆ వ్యర్థాల తొలగింపు ముమ్మరంగా చేపట్టనున్నారు.

# బిల్‌గేట్స్‌కు సెక్స్ వ్యాధులు?

మొదటిపేజీ తరువాయి..

బారిన పడ్డారని ఎప్‌స్టీన్ పేర్కొన్నారు. ఆ విషయం బయటపడకుండా ఉండడం కోసం తన భార్య మిలిందాకు గేట్స్ రహస్యంగా యాంటీబయాటిక్స్ ఇవ్వాలనుకున్నారని, తనను ఆ మాత్రలు అడిగారని ఎప్‌స్టీన్ తెలిపారు. ఆ తర్వాత తనతో స్నేహాన్ని గేట్స్ తెంచుకున్నారని కూడా అదే మెయిల్‌లో ఎప్‌స్టీన్ పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లోని ఆరోపణలను గేట్స్ బృందం తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా అసంబద్ధమైనవని, తనతో స్నేహం కొనసాగించకపోవడం వల్లే ఎప్‌స్టీన్ నిరాధార ఆరోపణలు చేశారని పేర్కొంది. అంతేకాదు, టెస్లా అధినేత ఎలన్ మస్క్‌కు సంబంధించిన అంశాలు కూడా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉన్నాయి. వర్జిన్ దీవులలోని తన ఐల్యాండ్‌ను సందర్శించాలని తాను మస్క్‌ను ఆహ్వానించానని, అయితే తన ఆహ్వానాన్ని మస్క్ పలుసార్లు తిరస్కరించారని కూడా ఎప్‌స్టీన్ పేర్కొన్నారు.

# నేడే కేంద్ర బడ్జెట్

మొదటిపేజీ తరువాయి..

చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు,స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగపడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## కొక్కో క్రీడల్లో నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ.

**నిలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 31 :**

నారాయణఖేడ్:నారాయణఖేడ్ మండల పరిధిలోని తహసీల్దార్ మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడాపోటీల్లో నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. కొక్కో విభాగంలో పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానం, విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరేష్‌కుమార్ చారి మాట్లాడుతూ, మండల స్థాయిలో విద్యార్థులు ఇలాంటి ప్రతిభను కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కిషన్, ప్రిన్సిపాల్ నిర్మల, పీఈటీ వంశీ, గీత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## రాజారాం తాండ లో ఉచిత పశు వైద్య శిబిరం

**నిలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 31 :**

కంగ్టి మండలం రాజారాం తండాలో శనివారం నాడు జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని గోపాలమిత్ర సూపర్వైజర్ తుక్కారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యులు డాక్టర్ ముస్తాక్ అలీ పశువులను పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి తగిన మందులను అందజేశారు. అలాగే కృత్రిమ గర్భాదాలను మేలు జాతి పశు సంపద పశు పోషణ గురించి, కాలానుగుణంగా వచ్చే వ్యాధులు వాటి నివారణ టీకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. దూడలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు జె మోహన్ ఎస్ కె మొయినుద్దీన్ ఎం డి హాలీం రైతులు మనిరామ్, హస్రద్, పండరి, గురుదాష్,గోపాల్ తమ గేదెలకు టీకాలు వేయించు కున్నారు.



## చిన్నారుల చదువే భవితకు బంగారు బాట

- చిన్నారుల అవగాహన సదస్సులో ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి బాధ్యులు

**నిలగిరి వార్త నారాయణఖేడ్, జనవరి 31:**

చదువే భవితకే బంగారు బాట వేస్తుందని,ప్రతి చిన్నారి చదువుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.ఖైసర్ అన్నారు.శనివారం వీధి బాలల దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ టాలెంట్ స్కూల్‌లో విద్యార్థుల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..విద్య బాలల హక్కు అని, విద్యతోనే పిల్లల జీవితాలలో వెలుగులు నిండుతాయని,చదువే సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తి అని పేర్కొన్నారు. బాలలపై ఎలాంటి వివక్ష,బాల కార్మిక వ్యవస్థ ఉండకూడదని, పిల్లలకు విద్య, ఆరోగ్యం,భద్రత వంటి హక్కులు తప్పనిసరిగా కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.బాలల హక్కుల పరిరక్షణ కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గైనికాడి సురేష్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డికి ఒక న్యాయం కేసీఆర్ గారికి ఒక న్యాయమా?

### - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

గ్రూప్-1 పేపర్ లీకేజ్ సమయంలో సిట్ అధికారులు రేవంత్ రెడ్డి అడ్రస్ కొడంగల్‌లో ఉన్నప్పటికీ అక్కడ ఇవ్వకుండా జూబ్లీహిల్స్ నివాసంలో రేవంత్ రెడ్డికి నోటీసులు అందించారు.మరి ఇప్పుడు కేసీఆర్ గారికి ఎర్రవెల్లిలో ఇవ్వకుండా నంది నగర్ గోడకు ఎందుకు అంటించారు? కేవలం కేసీఆర్ గారిని అవమానించడానికే అధికారులు రేవంత్ రెడ్డి చెప్పినట్టు చేస్తున్నారు.



# నచ్చిన వారికి కాదు, గెలిచే వారికే బీఫారాలు పదవులు

- విదేశీ పర్యటనలోఉన్న రేవంత్ పార్టీ నేతలతో జూమ్ కాన్ఫరెన్స్
- నేతలంతాకలిసికట్టుగాపని చేయాలని నిర్దేశించిన ముఖ్యమంత్రి
- రాష్టంలో ౯౦ శాతంస్థానాల ను కైవసం చేసుకోవాలని సీఎం టార్గెట్
- భారీస్థాయిలో నామినేషన్లు బీఫారాలుపార్టీలకుపరీక్షగా మారిన నేపథ్యం
- ఆశిస్తున్నవారికి దక్కకపోతే రెబల్స్ గాబరిలోకి దిగే అవకాశం



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. భారీ స్థాయిలో నామినేషన్లు దాఖలు కావటంతో ఇప్పుడు బీఫారాలు పార్టీలకు పరీక్షగా మారాయి. రెబల్స్ బెడద ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది. మూడు ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు కీలకంగా మారుతున్న నేపథ్యం దీంతో సీఎం రేవంత్ పార్టీ నేతలను అప్రమత్తం చేసారు.బీఫారాలు ఎవరికి ఇవ్వాలో తేల్చి చెప్పారు. అదే విధంగా నేతలంతా కలిసి కట్టుగా పని చేయాలని నిర్దేశించారు. మేయర్ ఛైర్మన్ పదవుల ఖరారు పైన స్పష్టత ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం పూర్తయింది. భారీ స్థాయిలో నామినేషన్లు దాఖలు కావటం తో ఇప్పుడు అభ్యర్థులను బీ ఫారాలు ఇవ్వాల్సి ఉంది. ఇదే అంశం పైన పార్టీ నాయకత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. నామినేషన్లు వేసి తమకే బీ ఫారాలు వస్తాయని ఆశిస్తున్న వారికి దక్కకపోతే రెబల్స్ గా బరిలోకి దిగే అవకాశం ఉండటం పార్టీలకు సమస్యగా మారుతోంది. దీంతో, నచ్చిన వారికి కాకుండా గెలిచే వారికే బీ ఫారాలు ఇవ్వాలని సీఎం రేవంత్ నిర్దేశించారు

**విదేశీ పర్యటనలోఉన్న రేవంత్ పార్టీ నేతలతో జూమ్ కాన్ఫరెన్స్**

అమెరికా పర్యటన లో ఉన్న రేవంత్ పార్టీ ముఖ్య నేతలతో జూమ్ కాన్ఫిరెన్స్ నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌ఛార్జ్ మీనాక్షి సహా పలువురు మంత్రులు పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానా లను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలనిముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. కాగా.. నేతలంతా కలిసి కట్టుగా అభ్యర్థుల గెలుపుకు పని చేయాలని నిర్దేశించారు.

# మహాజాతరలో భక్తుల ఆగ్రహజ్వాల

## మంత్రిసీతక్కకు వ్యతిరేకనినాదాలు

- బస్టాండ్ నుంచి కదలని బస్సులు బస్సులవద్ద రద్దీ క్యూలైన్లు
- మధ్యాహ్నం 3 నుంచి అర్ధరాత్రి దాకా భక్తుల అవస్థలువర్ణనాతీతం
- తాగటానికి మంచినీళ్లూ దొరకని
- దురవస్థలో భక్తుల దైన్యం
- ఇసుకేస్తే రాలనంత జనం ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్!
- ఆగ్రహం పట్టలేక ఆర్టీసీ బస్సులపై దాడులకు తెగబడ్డ భక్త జనం
- బస్సుల అద్దాలు పగులగొట్టి మీరు చేసిన ఏర్పాట్లు ఇవేనా?అని ఆగ్రహం
- మేడారం తాడ్వాయి మధ్య పూర్తిగా ట్రాఫిక్ జామ్!

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తల్లుల నుంచి చల్లని ఆశీస్సులు తీసుకొని ఆ ఆనంద పారవశ్యంతో తిరుగు ప్రయాణమైన భక్తుల్లో కొద్దిసేపటికే ఆగ్రహం పెల్లుబికింది! ఎక్కడ చూసినా ఇసుకేస్తే రాలనంత జనం. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌తో కదలని వాహనాలు! ఫలితంగా బస్టాండ్‌లోబస్సెక్కిగంటలుగడుస్తున్నా అక్కడి నుంచి వాహనం కదలని పరిస్థితి!! బస్టాండ్‌లో ఉన్నవారికేమో కనీసం కూర్చునే పరిస్థితి కూడా లేదు. క్యూలైన్లలో నూఅంతే.అడుగుతీసి అడుగు పెట్టలేనంత రద్దీ! మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 11 గంటలైనా పరిస్థితి ఏమీ మారలేదు. క్యూలైన్లలోని భక్తుల పరిస్థితి మరీ దయనీయంగా మారిపోయింది. తాగడానికి కనీసం మంచినీళ్లు లేక గంటల తరబడి చిన్నారులు ఎలా తట్టుకోగలరు? తమ పిల్లలు గుక్కపెట్టి ఏడుస్తుండటం.వృద్ధులు ఆయాసపడుతుండటం చూసి భక్తులు కన్నెర్ర చేశారు! ఆగ్రహం పట్టలేక ఆర్టీసీ బస్సులపై దాడులకు తెగబడ్డారు. బస్సుల అద్దాలు పగులగొట్టారు. మీరు చేసిన ఏర్పాట్లు ఇవేనా? అధికారులు ఎక్కడ? అంటూ నినాదాలు చేశారు. మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మంత్రి వెంటనే బస్టాండ్‌కు రావాలని డిమాండ్ చేశారు. రెండ్రోజులుగా ప్రశాంతంగా జరిగిన మేడారం మహాజాతరలో మూడోరోజు శుక్రవారం పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు ఎక్కడికక్కడ చిక్కుకుపోయిన భక్తులు ఆకలిదప్పులతో అల్లాడిపోతున్నారు. ఊహించని విధంగా భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తడం.. రద్దీ కారణంగా ట్రాఫిక్ జాంతో వచ్చే దారులు.. వెళ్లేదారులు స్తంభించిపోవడంతో అంతా గందరగోళంగా మారింది. పైపెచ్చు.. తిరుగు ప్రయాణమైన భక్తులంతా బస్టాండ్‌కు చేరుకోవడంతో మేడారం జాతరంతా ఐదెకరాల విస్తీర్ణంలో ఉన్న బస్టాండ్‌కు తరలిందా? అన్నంత రద్దీ అక్కడ నెలకొంది. సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత గల అధికారులు బస్టాండ్‌లో కనిపిస్తే ఒట్టు! ప్రయాణికుల్లో పెల్లుబికిన ఆగ్రహావేశాలు చూసి జడుసుకొని కనిపించకుండా పోయారు. గంటలకొద్దీ నిరీక్షిస్తుండటంతో చార్జింగ్ అయిపోయి.. ఫోన్లు పనిచేయలేదు. ఫలితంగా తమ క్షేమ సమాచారాన్ని ఇంట్లోని కుటుంబ సభ్యులకు తెలియచేసే అవకాశం కూడా లేకుండా పోయిందన్న ఆవేదన భక్తుల్లో కోపంగా మారింది. ఆకలి, చలికి తట్టుకోలేక.. ఆ బస్సులేమో కదలక.. ఎప్పుడు కదలతాయో.. ఎవర్ని అడగాలో తెలియని దిక్కుతోచని స్థితిలో భక్తులు బస్సులపై దాడులకు పాల్పడ్డారు. అరుపులు, కేకలతో అంతా గందరగోళం



నెలకొంది.కాగా, ఎన్నడూ లేనిది ఈసారి సమ్మక్కను దర్శించుకునేందుకు సాధారణంగా సమ్మక్క గద్దెపైకి వచ్చిన తర్వాత మొక్కులు చెల్లించిన భక్తులు ఆ వెంటనే తిరుగు ప్రయాణం అవుతారు. కానీ, ఈసారి ఇందుకు విరుద్ధంగా వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, ప్రైవేటు వాహనాల్లో మేడారానికి ప్రవాహంలా తరలివచ్చారు దర్శనం అనంతరం తిరుగుబాట పట్టిన భక్తులతో బస్టాండ్ కిక్కిరిసిపోయింది

**మేడారం తాడ్వాయి మధ్య పూర్తిగా ట్రాఫిక్ జామ్**

బస్సుల రాకపోకలు శుక్రవారం ఉదయం వరకు సాఫీగానే సాగినా.. ఆ తర్వాత ట్రాఫిక్ సమస్య తలెత్తింది. బస్టాండ్ నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో వీవీఐపీ, వీఐపీల కోసం ప్రత్యేకంగా గద్దెల వరకు కొత్త రోడ్డును నిర్మించారు. ఈ సారి వీవీఐపీలు, వీఐపీలకు పాస్‌లను ఎక్కువగా జారీ చేశారు. విచ్చలవిడిగా జారీ చేయడం వల్ల ప్రతి ఒక్కరూ ఈ పాస్‌లను తీసుకొని ప్రైవేటు వాహనాల్లో భారీ సంఖ్యలో తరలివచ్చారు. వీఐపీలు కాని వారికి కూడా పాస్‌లు ఇవ్వడం వల్ల వీరిలో పలువురు ట్రాక్టర్లపై మేడారానికి బయలు దేరారు. వీఐపీ పాస్‌లున్న వారిని ముందుగా పంపడానికి వీలుగా బస్సులను నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. పోలీసు అధికారులు తమ కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న ప్రైవేటు వాహనాలను కూడా ఈ బైపాస్ రోడ్డు గుండా మళ్లించడంతో ట్రాఫిక్ జామ్ సమస్య మరింత తీవ్రంగా మారింది. దీంతో పరిస్థితి చేయిదాటి పోయింది. ఎక్కడి బస్సులు అక్కడే ఆగిపోయాయి. బస్సులో ఉన్న ప్రయాణికులతో పాటు బస్టాండ్‌కు చేరిన వారు సైతం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి తలెత్తింది. త్వరలోనే ట్రాఫిక్ క్లియర్ అవుతుందని, బస్సులు నడుస్తాయని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. కాగా, చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోవడమే కాక కొన్ని బస్సులు సాంకేతిక లోపంతో నిలిచిపోయాయి. దీనితో మిగతా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి ఆర్టీసీ అధికారులు ప్రయత్నిస్తున్నా మేడారానికి భక్తుల రాక అధికంగా ఉండడంతో పరిస్థితి చేయిదాటి పోయింది.

## మల్యాలలో సమ్మక్క సారలమ్మ జాతర



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఆదివారం రోజున సమ్మక్క-సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుని, బోనాలు సమర్పించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించ బడుతుంది. మల్యాల గ్రామ ప్రజలు మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవార్ల కృపాకటాక్షాలు పొందాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## కేసీఆర్ కు సిట్ నోటీసులపై
# బీఆర్ఎస్ కీలక నిర్ణయం!!

- ఇదే సమయంలో కేసీఆర్ హాజరు పైనా ఇంకా కొనసాగుతున్న సస్పెన్స్
- కేసీఆర్ హాజరుపై సమయం కోరే అవకాశం ఉందనే అభిప్రాయం
- సిట్ నోటీసులు విచారణ పైన మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు .
- రాష్ట్రపోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా?
- సీఎంచేతిలోకీలుబొమ్మల్లాప్రతిపక్షాల్ని వేధించడమే పనిగా పెట్టుకున్నారా?
- రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతాం!




(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో రాజకీయం కొత్త మలుపు తీసుకుంటోంది. మున్సిపల్ ఎన్నికలవేళ కేసీఆర్ కు సిట్ నోటీసుల వ్యవహారం సంచలనంగామారుతోంది. కేసీఆర్ కు ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరవ్వాలంటూ సిట్ నోటీసులు జారీ చేసింది.కేసీఆర్ హాజరుపైన ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి స్పందన లేదు. అయితే, కేసీఆర్ సిట్ విచారణకు హాజరు వేళ ముఖ్య నేతలతో భేటీ అవుతున్నారు. కీలక చర్చలు జరుగుతున్నాయి. సిట్ నోటీసులు విచారణ పైన మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు.సిట్ మరో సారి మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేస్తామని సిట్ స్పష్టం చేసింది. అయితే, న్యాయ నిపుణుల తో బీఆర్ఎస్ ముఖ్య నేతలు వరుస మంతనాలు సాగిస్తున్నారు నోటీసు జారీ చేసిన తీరు పైన ఇప్పుడు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు చెల్లవనే వాదన తెర మీదకు తెస్తున్నారు. ఇదే సమయంలో కేసీఆర్ హాజరు పైనా ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. కాగా ఈ పరిణామాల పైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు.ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంది రేవంత్ రెడ్డి గారూ? స్వయంగా కేసీఆర్ గారే తానుంటున్న నివాసం అడ్రస్‌తో సహా మీ పోలీసులకు రిప్లై ఇచ్చాక కూడా ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.దీనికి కొనసాగింపుగా ఇది కేవలం 'పైశాచిక ఆనందం పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారు ఉంటున్న నివాసం వద్దే విచారించాలనే కనీస నిబంధనను పోలీసులు అతిక్రమిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రపోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? లేక ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా మారి ప్రతిపక్షాలను వేధించ డమే పనిగా పెట్టుకున్నారా? అని ప్రశ్నించారు.చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉంద ని, అక్రమ కేసులనుఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. దీంతో కేసీఆర్ మరోసారి సమయం కోరే అవకాశం ఉందనే అభిప్రాయం గులాబీ పార్టీ నేతల నుంచి వ్యక్తం అవుతోంది. కాగా కేసీఆర్ విచారణకు వస్తారా? సమయం కోరుతారా మరోసారి సమయం కోరితే సిట్ నిర్ణయం ఏంటనేది ఇప్పుడు

## వివాహేతర సంబంధానికి అడ్డు వస్తుందని ప్రియుడి భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ప్రియురాలు

- ప్రియుడి భార్యతో పాటు, ఆరు నెలల బాబు మృతి..

చండూరు ( నాంపల్లి)

నీలగిరి వార్తప్రతినిధి: జనవరి 31:

వివాహేతర సంబంధానికి అడ్డొస్తుందని ప్రియుడు భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన సంఘటన నల్గొండ జిల్లా నాంపల్లి మండలం కేతపల్లిలో శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది... ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం...కేతేపల్లి గ్రామానికి చెందిన నగేశ్ యాదవ్, మమత(25) ఇరువురు దంపతులు. వీరికి ఆరు నెలల వయస్సు ఉన్న బాబు ఉన్నాడు. అయితే నగేశ్ యాదవ్‌కు, అదే గ్రామానికి చెందిన సుజాతకు మధ్య వివాహేతర సంబంధం ఉంది. సుజాతకు పెండ్లి అయి భర్త గతంలోనే చనిపోయాడు. ఈమెకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ క్రమంలో తన ఇద్దరు కూతుర్లలో ఒకరిని పెండ్లి చేసుకోవాల్సి ఒదిగా నగేశ్‌పై ఒత్తిడి చేస్తూ వస్తున్నట్లుగా సమాచారం. సుజాత ప్రతిపాదనను నగేష్ తిరస్కరించడంతో పగ పెంచుకుంది. భార్యాబిడ్డ ఉండడంతోనే అతడు తిరస్కరిస్తున్నట్లుగా భావించిన సుజాత వారి అడ్డు తొలగించాలనే ఉద్దేశ్యంతో శనివారం నగేశ్ ఇంటికి వెళ్లి మరీ ఈ దారుణానికి పాల్పడింది. తన చిన్నారి బాబుకు పాలు ఇస్తున్న మమతపై సుజాత తన వెంట సంచిలో తెచ్చుకున్న పెట్రోల్, కారం, కత్తిలో పెట్రోల్‌ను తీసి ఒక్కసారిగా వారిమీద పోసి నిప్పంటించింది. దీంతో మంటలకు తాళలేక మమత తన ఒడిలోని చండిబిడ్డను రక్షించుకునేందుకు ఒక్క సారిగా కిందకు విసిరేసి మంటల్లో సజీవ దహనమైంది. తీవ్ర గాయాలైన బాబును చికిత్స కోసం హుటాహుటిన హైదరాబాద్ నిలోఫర్‌కు తరలించగా పరిస్థితి విషమిం చడంతో బాబు సైతం మృతిచెందాడు. ఈ హృదయ విదారక ఘటనతో ఊరిలో అంతటా విచారం నెలకొంది. నిందితు రాలు నాంపల్లి పోలీస్ స్టేషన్ లో లొంగి పోయినట్లు సమాచారం.ఈ మేరకు నాంపల్లి సీఐ దూదిరాజు, ఎస్సై లింగారెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## కామారెడ్డి కస్తూర్బా పాఠశాల తనిఖీ చేసిన రామారెడ్డి సర్పంచ్

- విద్యార్థినుల భవిష్యత్తుకు ప్రాధాన్యత!

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం రామా రెడ్డి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.విద్యార్థినుల భోజనం, విద్యా నాణ్యత, ఆరోగ్యం, సౌకర్యాలపై ఆధా రంగా పూర్తి పరిశీలన చేపట్టిన సర్పంచ్, పాఠశాల పరిపాలనకు కొత్త దిశా ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్, వంటశాల గది,పాత్రలు పరి శుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థినులకు అధిక నాణ్యత కలిగిన భోజనం అందించాలని చెప్పారు. భోజనంలో ఏ కాస్త నాణ్యత లోపం వస్తే ఊరుకో మని హెచ్చరించారు.ఈ విషయంలో ఎట్టి పరిహా రాలు కావాలంటే చేస్తాము అని స్పష్టం చేశారు. పదవ తరగతి విద్యార్థి నులపై ప్రత్యేక దృష్టి సారిం చిన ఆయన,వారికి స్పెషల్ క్లాసులు నిర్వహించి విద్యలో రాణించేలా తయారు చేయాలని చెప్పా రు.మండలంలోని విద్యార్థినులు మంచిగా చదువు కొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వకార ణంగా నిలబడాలని చెప్పారు. జిల్లా స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించాలి అని పిలుపునిచ్చా రు. పాఠశాలలో మిడ్ డే మీల్స్ వంటలు, గదుల పరిశుభ్రత, టాయిలెట్లు, తాగునీరు సౌకర్యాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. రామారెడ్డి మండలంలో ఒకటి కస్తూర్బా పాఠశాల లు ఉండగా, ఇక్కడ వందల మంది బాలికలు చదువుతున్నారు. ఇటీవల పంచాయతీ సమావే శాల్లో ఈ పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వా లని ప్రతిపాదించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పం చ్ నవీన్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, పాఠ శాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసిన

- గ్రేటర్ కాంగ్రెస్ వరంగల్ వర్కింగ్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలాగిరి వార్త



శనివారం హైదరాబాదులో డిజిపి కార్యంలో మేడారం జాతర విజయవంతం అయిన సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డి ని మర్యాదపురం కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు. రాజనాల శ్రీహరి అనంతరం రాజనాల మాట్లాడుతూ మేడారం జాతర ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం యాత్రలో ఎక్కడ కూడా అవంతిక సంఘటన జరగకుండా ట్రాఫిక్ విషయంలో కానీ సమ్మక్క ప్రాంగణంలో గాని వాటర్ పెన్సిల్ గాని ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఈరోజు అధికారులు గాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇంత పెద్ద ఎత్తున మేడారం జాతర సక్సెస్ కావడానికి ప్రత్యేకంగా వేం నరేందర్ రెడ్డి కి సీతక్క కి పోలీసులు ఉన్నతాధికారులకు ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసిన మీ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి...

## చెస్ పోటీలో ఎంపికైన ట్రినిటీ స్కూల్ విద్యార్థిని బంగారపు వేదశ్రీ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 31

మునగాల:మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ మండల కేంద్రానికి చెందిన బంగారపు వేద శ్రీ ట్రినిటీ స్కూల్ అండర్ 15 చెస్ బాలికల విభాగంలో నియోజకవర్గం స్థాయికి ఎంపికైన వేదశ్రీని ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ జాకప్ రాజు, కరస్పాండెంట్ వనజ, ఉపాధ్యాయులు అభినందించారు,



## ఘనంగా విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు

- సమస్యల సాధనకై ఉద్యమిద్దాం.రావేళ్ల సీతారామయ్య

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 31

మునగాల:విశ్రాంత ఉద్యోగులకు రావలిసిన బకాయిల సాధనకై అందరం కలిసికట్టుగా ఉయ్యామిద్దామని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య పిలుపునిచ్చారు. శనివారం కోదాడ లోని సంఘ భవనం లో జనవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన వారికి నేటికీ వారి బకాయిలు రాకపోవడం అత్యంత బాధాకరమని వెంటనే వారికి రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్చేశారు. అసోసియేట్ అధ్యక్షులు జానయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు బొల్లు రాంబాబు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి వీరబాబు విద్యాసాగర్ రావు, హాజీ నాయక్, బాలేమియా, ఎస్ దాని, భ్రమరాంబా,శోభ, నీరజ, బిక్షం,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ గట్టు వీరభద్ర స్వామి కల్యాణం కలెక్టర్ కు ఆహ్వానం

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జనవరి 31:

మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా గట్టుపల మండలం లోని ఉప్పల గట్టుకొండపై కొలువుదీరిన వీరభద్ర స్వామి ఆలయంలో నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ను ఆలయ కమిటీ పెద్దలు, పద్మశాలి కులస్తులు, జల్ల వంశస్థలు స్వామి వారి చిత్రపటాన్ని అందించి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పురాణమఠం శివానందం, ట్రస్ట్ చైర్మన్ జెల్ల వెంకటేశం, శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ గౌరవ అధ్యక్షులు జల్ల షణ్ముఖి, జల్ల జగన్నాథం, జల్ల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.



## మల్కాపూర్ లో ఘనంగా సమ్మక్క సార్లమ్మ జాతర

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్ పట్టణంలో అతి దగ్గరలో ఉన్న ప్రాణ ప్రతిష్ట చేసిన సమ్మక్క సారలమ్మ అమ్మవారి జాతర వన ప్రయాణం జరిగింది, మల్కాపూర్ లక్ష్మీపూర్ 16 డివిజన్ పరిధిలో సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా ప్రారంభమైంది. ఈరోజు వ్యవస్థ నిర్వాహకుడు ఆలయ కమిటీ అధ్యక్షులు పల్లె చిన్న శ్రీనివాస్ 16వ డివిజన్ పెద్దలు కార్యనిర్వాహన అధ్యక్షులు పల్లె కార్తీక్వ ,హరీష్ పల్లె సుధాకర్ గౌడ్, పండుగలక్ష్మీ నరసింహ ,మల్లేశం ,గొట్ట పోచయ్య ,దుర్గాప్రసాద్, గిత్త రాజేంద్రప్రసాద్ ,గుంటపల్లిరవీందర్, శ్యామ్, రాచకొండ శ్రీనివాస్, వీరేందర్ శివరాత్రి ,రవి ,పొన్నం ,వెంకటేశం, డివిజన్ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



# రాజు నాయక్.. "ఖల్"కా నాయక్.!

- కౌన్సిలర్ పోటీలో...గెలుపు బాటలో..!
- 6 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా రాజు నాయక్ కు ప్రజల అండదండలు..
- సమస్యల పరిష్కారానికి.. అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా...
- వార్డ్ ప్రజలు ఇచ్చే ఆశీస్సులే నా గెలుపుకు రక్ష...
- ఆరవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాజు నాయక్

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 31/01/2026**

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను.. 6 వార్డు ప్రజలే నాకు కొండంత అండదండలు ... వారిచ్చే ఆశీస్సులతోనే గెలుపు బాటలో విజయకేతనం ఎగరవేస్తాను. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను...కౌన్సిలర్ పోటీలో...గెలుపు బాటలో..! కాంగ్రెస్ అభ్యర్థి రాజు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఆజ్ కా రాజు నాయక్... ఖల్ కా కౌన్సిలర్ నాయక్ బనేగా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

### 6వార్డు అభివృద్ధి నా ఆశయం

షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 6వ వార్డు అభివృద్ధే ఆశయం నా ధ్యేయం అని ఆయన అన్నారు. ప్రజలు మార్పులు కోరుకుంటున్నారని.. అభివృద్ధిని ఆశిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను చేపట్టారని... వాటిని నిరంతరం నెరవేర్చేందుకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. సిసి రోడ్లను పూర్తి చేసి ప్రజల నుండి ఎమ్మెల్యే గారు మన్ననలను అందుకున్నారని వివరించారు. నాపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ టికెట్ ను కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఇచ్చిన ఎమ్మెల్యే శంకర్ అన్న కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి,అభివృద్ధి దిశగా వార్డును తీర్చిదిద్దేందుకు నిరంతరం సేవా భావంతో పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.. ఎమ్మెల్యే గారు ఆయన ఇచ్చిన ధైర్యం అండదండలతోనే గెలిచి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

### మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మన ముందుకు...

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో ప్రతి ఇంటి ప్రజలను కలుసుకొని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లను ఆత్మీయంగా పలకరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రచారంలో ప్రతి ఓటరు సానుకూలంగా స్పందిస్తూ, "ఎలా అయినా నిన్ను గెలిపించి, 6వ వార్డును కౌన్సిలర్ గా బాధ్యతలను అప్పగిస్తామని కాలనీవాసులు అన్నారు.. గెలుపు నీదే రాజు నాయక్ అంటూ వారు భరోసా ఇచ్చారు. అలాగే వార్డును అభివృద్ధి చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.



# రోజురోజుకు గులాబీకి దళం వేగం పుంజుకుంటుంది

- ఒకటే ఎ జెండా మున్సిపల్ పోరులో గెలుపే లక్ష్యం...
- 13వార్డు నుండి బలమైన అభ్యర్థిగా బరిలో లింగంపల్లి మమత శ్రీనివాస్
- చల్మెడ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్న మమత శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణంలో నీ రోజు రోజుకు గులాబీ దళం తన దైన శైలి లో కారు వేగం పెంచింది.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలేనే లక్ష్యంగా ముందుకు సాగుతుంది ఇందులో భాగంగా 13 వార్డు నుండి లింగంపల్లి మమత శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచారని తెలుస్తుంది అని తెలిపారు







# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి





- పరిగి డిఎస్పి శ్రీనివాస్, ఆర్టీవో వీరేంద్రనాయక్.
- ఛత్రాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం.

**నీలగిరి వార్త/పరిగి:**

జాతీయ రోడ్డు భద్రతా మాహోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ మరియు పోలిసు శాఖ ఆధ్వర్యంలో ఛత్రాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో స్కూల్ బస్స్, టాక్సీ క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలని సూచించారు. ఛత్రాజీ హాస్పిటల్ నందు నిర్వహించే ఈ కంటి వైద్య శిబిరం నెల రోజుల పాటు ఉచితంగా నిర్వహించడుతుంది, కావున డ్రైవర్లు, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వీరేంద్ర నాయక్ మాట్లాడుతూ ..సర్వేంద్రియానాం నయనం ప్రధానం' అని, డ్రైవర్లందరూ తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోడ్డుపై భద్రతా ప్రజలందరి భాధ్యత, అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకూ, ప్రజలకూ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రాజీ హాస్పిటల్ ఎండీ సారా రాజేందర్,పరిగి సిఐ శ్రీనివాస్, ఎస్సై మోహన్ కృష్ణ,రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ నగర్ ఉన్నత పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

**నీలగిరి వార్త ప్రతినిధి**

**షాద్ నగర్ 31/01/2026**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల్ సర్దార్ నగర్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగందే సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ ఘనంగా నిర్వహించడం జరిగింది జిల్లా వ్యాప్తంగా 25 వేల నోట్ బుక్స్ గవర్నమెంట్ స్కూల్ లలో పంపిణీలో భాగంగా సర్దార్ నగర్ గ్రామంలో ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, మేము కూడా గవర్నమెంట్ స్కూల్లో చదువుకొని ఈ విధంగా సామాజిక సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉన్నదని మరియు విద్యార్థులు కూడా గురువులు బోధించిన విద్యను క్రమశిక్షణతో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటూ ఈ విధంగా సామాజిక సేవలో పాల్గొనాలని అన్నారు. సామాజిక కార్యకర్త నీల రవీందర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం చిన్నప్పుడు ఇంటింటికి తిరిగి పేపర్ వేస్తూ మరియు స్ట్రీట్ లైట్ కింద కూర్చొని కష్టపడి క్రమశిక్షణతో చదువుకొని భారత అనుశాస్త్రవేత్తగా రాష్ట్రపతి వరకు ఎదగడం క్రమ శిక్షణతో చదువుకోవడమేనని గుర్తు చేశారు ఫరూక్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గవర్నమెంట్ స్కూల్లో షాద్నగర్ ఆర్యవైశ్య వ్యాపారస్తుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బుక్స్ కమిటీ కో చైర్మన్ ఫరుక్ నగర్ మండల మాజీ అధ్యక్షులు అనుమారీ మురళీధర్, బుక్స్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన బూర్గు జగదీశ్వర్, సర్దార్ నగర్ గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలు మైనర్ బాలికకు తీవ్ర అన్యాయం!





**తాండూరు, జనవరి 31 నీలగిరి వార్త:**

టాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన మైనర్ బాలికకు తీవ్ర అన్యాయం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొట్టకూటికోసం వెళ్లిన నీరు పేద కుటుంబ మైనర్ బాలిక టాక్టర్ బోల్తా పడి మృతి చెందింది. సంఘటన వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. తాండూర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ చెందిన మాసాని కిష్టప్ప,లక్ష్మిలకు ముగ్గురు కూతుర్లు, ఒక్క కుమారుడు ఉన్నారు. గత మూడు నాలుగు ఏళ్లుగా నవపేట్ మండలం ముబారక్పూర్ గ్రామానికి చెందిన దయాకర్ రెడ్డి వద్ద పొలం పనులు చేసేందుకు వెళ్లారు. నిరక్షరాసులైన పేద కుటుంబం కావడంతో భార్య భర్త పిల్లలతో కలిసి ముబారక్పూర్ గ్రామానికి వెళ్లారు. వారితో వెట్టి చాకిరి చేయించుకుంటూ ఒక్కొక్కరికి రోజుకు 300 చొప్పున మాత్రమే చెల్లించేవారని బాధితులు ఆరోపించారు. జనవరి 28న తల్లి ఆరోగ్యం బాగా లేకపోవడంతో కూతురు అయిన అనూష (15) దయాకర్ రెడ్డి పొలం పనులకు ట్రాక్టర్ పై వెళ్ళింది. మార్గమధ్యలో ట్రాక్టర్ నడిపిస్తున్న గోపి అనే వ్యక్తి అజాగ్రత్తగా డాక్టర్ నడిపిస్తూ బోల్తా వేశారు. ట్రాక్టర్ ప్రమాదంలో మైనర్ బాలిక ట్రాక్టర్ టైర్ కింద పడి దుర్మరణం చెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మమ్మల్ని బెదిరించి ఏమైనా చేసుకోండి, ఎవరికైన చెప్పుకోండి అంటూ దయాకర్ రెడ్డి ఘాటుగా బెదిరించారని బాధితులు వ్యాపో యారు. ట్రాక్టర్ పై ఇన్సూరెన్స్ ఉందని ఏమైనా ఉంటే కేసు పెట్టుకొని కోర్టు ద్వారా కొట్లాడండని చెప్పినట్లు బాధితులు తెలిపారు. చైతన్య నగర్ సర్పంచ్ శ్రీనివాస్ సమక్షంలో కేవలం 80000 మాత్రమే ఇచ్చి శవాన్ని తీసుకెళ్లండి అని దయాకర్ రెడ్డి బెదిరించినట్లు వ్యాపోయారు. ఎన్నో ఏళ్లుగా దయాకర్ రెడ్డి వద్ద పనిచేస్తున్న బాధితులకు ఎలాంటి న్యాయం జరగలేదని సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. చేసేది లేక శవాన్ని తీసుకుని ఇంటికి వచ్చినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి - అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బి జే వెంకటేష్ ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందిన మైనర్ బాలిక నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం మైనర్ బాలికతో పనులు చేయించుకోవడం నేరమని అన్నారు. వెనకబడిన షెడ్యూలు కులాల చెందిన మైనర్ బాలిక మృతి చెందితే కేవలం 80000 రూపాయలు చెల్లించి చేతులు దులిపేసుకోవడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మృతురాలు బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రమాదానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన చెప్పడతాం అని హెచ్చరించారు.



మృతురాలు అనూష

# జిహెచ్ఎంసి బడ్జెట్కు ఆమోదం

- రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన
- ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం

**హైదరాబాద్,జనవరి31 నీలగిరి వార్త:**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

# శ్రీ శైవ క్షేత్రం ఆధ్వర్యంలో సామూహిక మణిద్వీప వర్ణన, భవద్గీత, శివ సహస్రనామ పారాయణములు

- హనుమాన్ చాలీసా, వాసవి మాత సాక్షాత్కారం కార్యక్రమాలు
- సూర్యాపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కరపత్రం ఆవిష్కరణ - ఫిభ్రవరి 22 వ తేది ఆదివారం మధ్యాహ్నం 3: 15 నిమిషాలకు- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ నందు 1,51,116 మంది భక్తుల చే

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నేషన్, వాసవి ఇంటర్నేషనల్ మహిళా విభాగ్ తెలంగాణ రాష్ట్ర శాఖ వారి ఆధ్వర్యంలో వనితా శంఖారావం కార్యక్రమం ఫిబ్రవరి 22 ఆదివారం మధ్యాహ్నం 3 : 15 నిమిషాలకు పరేడ్ గ్రౌండ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ మెట్రో స్టేషన్ పక్కన 1,51,116 మందితో జరుగుతుందని శ్రీ శైవ క్షేత్రం కార్యనిర్వాహక అద్యక్షులు ఎల్ వి కుమార్ , ప్రముఖ వ్యాపారవేత్త తోట శ్యామ్ ప్రసాద్ తెలిపారు. శనివారం సూర్యాపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షకులు శ్రీ శ్రీ శివ స్వామి వారి మంగళ శాసనములతో మణి ద్వీప వర్ణన భగవద్గీత శ్లోకాలు శివ సహస్రనామ పారాయణ ములు మరియు హనుమాన్ చాలీసా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ధర్మశిరోమణి అవార్డు



కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ చూపించిన మహిళా శిరోమణులకు పుర స్కారాలు అందజేయబడతాయని తెలి పారు. కావున ఈ కార్యక్రమంలో సూర్యా పేట పట్టణం నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొని జయప్రదం చేయా లని ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో మణిద్వీప వర్ణన కార్యక్రమం దాదాపు తొమ్మిది వేలమంది తో నిర్వహించడం జరిగిందని ఈసారి 1,51,116 మంది భక్తులతో ఎంతో అద్భుతంగా భాగ్య నగరంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనితా శక్తి ఇంటర్నేషనల్ రాష్ట్ర సభ్యులు భారతి, విజయ, సమత, గుండా శ్రీధర్, బిక్కుమల్ల కృష్ణ, వెంపటి శబరినాథ్, మిట్టపల్లి రమేష్, తోట కమల, మిట్టపల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థినీ విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యా యులుగా , దేశ ప్రధానులుగా రాష్ట్రప తులుగా గవర్నర్గా ముఖ్యమంత్రులుగా మంత్రులుగా ఎమ్మెల్యేలుగా ఐఏఎస్ ఐపీఎస్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్లు ఎంఈఓ వివిధ శాఖల ఉన్నతాధి కారుల వేషాధారణలతో పాఠశాలలో సందడి చేశారు. దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో కరస్పండెంట్ సి. రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు విద్యార్థులను నిర్భయంగా నిక్కచ్చిగా స్వయంగా వారే విహరిస్తే ఎలా ఉంటుందో చిన్నారులకు చక్కటి నేర్పరి తర్ఫీదు ఇవ్వగా అద్భుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా రులు సైతం తమ తమ వేషాధారణలో అత్యద్భుతంగా రాణిస్తూ తరగతి గదిలో విద్యాబోధన చేస్తూ వివిధ శాఖ అధికా రులుగా వ్యవహరించడం అలరిం చాయి. భవిష్యత్తులో సైతం విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఎలా ఎదగాలి జీవన నడవడిక ఎలా కొనసాగించాలి సమాజం పట్ల ఎలా వ్యవహరించాలి ఉత్తమమైన పౌరులుగా సమాజంలో ఎలా వ్యవహరించాలని విష యాలను ఉపాధ్యాయులు చక్కగా బోధిం చడం జరిగింది. వివిధ హోదాల్లో ఒకరోజు ఉపాధ్యాయులుగా కొనసాగిన విద్యార్థులకు బహుమతులను అందజేయడంతో పాటు చిత్ర మాలికలతో కూడిన జ్ఞాపిక సైతం అందించారు. చిన్నారులు సైతం తమ తమ ప్రదర్శనను వేదికపై నిర్భయంగా మాట్లాడడం జరిగింది. పాఠశాలకు విచ్చేసిన తల్లిదండ్రులు సైతం తమ తమ విద్యార్థుల యొక్క ప్రదర్శనను చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలకేంద్రంలో మండలస్థాయి క్రీడలను ప్రారంభించిన తాసిల్దార్ తహసిల్దార్ వి సరిత"ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్"

- క్రీడలు క్రమశిక్షణ ఆరోగ్యం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి తహసిల్దార్ వి సరిత - యువతలో క్రీడా ప్రతిభను ఎలికితీయడంలో సీఎం కప్ ఎంతగానో ఉపయోగపడతాయి ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి31**

మునగాల:సీఎం కప్ తో గ్రామీణ క్రీడా కారులకు ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభు త్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని, మండల తహసిల్దార్ వి సరిత అన్నారు, శనివారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి క్రీడలను తహసిల్దార్ సరిత, ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాళ్,ప్రారంభించారు, వారు మాట్లా డుతూ గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా,ప్రతిభను వెలికితీయడంలో సీఎం కఫ్ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, క్రీడలు క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొ న్నారు, గ్రామస్థాయి నుండి మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు రాణించి మునగాల మండల కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆకాంక్షించారు, అనంతరం నియోజకవర్గసాయికి ఎన్నికైన చెస్ అండర్ 15 బాలికలు మొదటి బహుమతి బంగారపు వేదశ్రీ ట్రినిటీ స్కూల్ మునగాల,రెండో బహుమతి కాశి భువనే శ్వరి,మాంటిస్సోరి స్కూల్ ఆకుపాముల, అండర్ 19 బాలికలు మొదటి బహుమతి త్రివేణి, కేజీబీవీ మునగాల, బాలుర విభాగంలో చెస్ విభాగంలో మొదటి బహుమతి రామకిరణ్,మాంటిసోరి స్కూల్ ఆకుపాముల,వాలీబాల్ విభాగంలో బాలురు మొదటి బహుమతి మాంటిసోరి స్కూలు ఆకుపాముల, రెండో బహుమతి జడ్పీహెచ్ఎస్ మునగాల,కబడి విభాగంలో కోదండరాంపురం, రెండవ బహుమతి మునగాల, ఖోఖో పోటీలో మొదటి బహుమతి కేజీబీవీ మునగాల, రెండో బహుమతి జెడ్పిహెచ్ఎస్ మునగాల, విభాగంలో మొదటి బహుమతి బాలుర విభాగంలో జడ్పిహెచ్ఎస్ మునగాల, ఈక్రీడాకారులు కోదాడలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయికి ఎంపిక అయినట్లు విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు తెలిపారు, ఈకార్యక్రమంలో మండలవిద్యాధికారి పి.వెంకటేశ్వర్లు, సర్పంచులు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్,కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య, సుంకరి పిచ్చయ్య, మట్టయ్య, వేమూరి సత్యనారాయణ,చల్లా గురవయ్య,గ్రామసర్పంచులు, పీఈటీలు ,ఉపాధ్యాయులు, క్రీడాకారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# తల్లి మృతితో అనాధలైన ముగ్గురు చిన్నారులు

- పిల్లల పోషణ కొరకుదాతలు సహాయం చేయుటకు ముందుకు రావాలి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 31**



మునగాల: తల్లిమృతి చెందడం లో ముగ్గురు చిన్నారులు అనాధలయ్యారు, మునగాలకు చెందిన లంజపల్లి కోటయ్య కుమార్తె ఎల్లమ్మ (28) నడిగూడెం గ్రామానికి చెందిన కిరణ్ తో 8 ఏళ్ల క్రితం వివాహం అయింది భర్తతో విభేదాలు రావడంతో వేర్వేరుగా ఉంటున్నారు పిల్లలను ఎల్లమ్మ పోషిస్తుంది, గత మూడు నెలలుగా శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్న ఆమె హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది, దీంతో ఆమె కుమార్తెలు అనన్య (6) హనీ ( 3) కుమారుడు అరవిందు (5) అనాధలయ్యారు, ఎస్సీ కాలనీకి చెందిన పలువురు యువకులు విరాళాలు సేకరించి శుక్రవారం ఎల్లమ్మ అంత్యక్రియలు నిర్వహించారు, ఎల్లమ్మ తల్లి గతంలోనే మృతి చెందగా తండ్రి కోటయ్య కూలినాలు చేసుకుంటూ జీవిస్తున్నాడు, చిన్నారులను తండ్రి చేరదీయకుంటే వారిని అనాధాశ్రమంలో చేర్పించే ఆలోచనలలో కాల్ మీ వాసులు ఉన్నారు, చిన్నారుల భవిత్వానికి ఎవరైనా సహాయం అందిస్తే తాను పోషిస్తానని తాతలం జపల్లికోటయ్య, పేర్కొన్నాడు.

# మహిళా ఆర్థిక బలోపేతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- ఎస్ హెచ్ జి వివో భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

మహిళలు ఆర్థిక బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ మండలంలోని కట్ట కొమ్ముతాండ గ్రామపంచాయతీ పరిధిలో ఎస్ హెచ్ జి వివో భవనానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులు చేయడం కోసం ప్రభుత్వం మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఆర్టీసీ బస్సులు కొనుగోలు పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. భవన నిర్మాణాన్ని పూర్తిచేసి మహిళలకు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని సర్పంచ్ జ్యోతి పాండు నాయక్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తండ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు.



# సిద్దార్థ స్కూల్ నందు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణం లోని సిద్దార్ద స్కూల్ నందు స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదిలో పాఠాలు చెప్పారు. విద్యాశాఖ మంత్రి, కలెక్టర్, డి ఇవొ, ఎంఇవొ ప్రిన్సిపాల్ వేషధారణతో విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులకు మెమెంటోలు, బహుమతులు అంద జేశారు. కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ మద్రు హనుమంతరావు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రాణాలు నిలిపే గోల్డెన్ అవర్

- ముగిసిన రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదటి గంటలోగా ఆసుపత్రికి చేర్చడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఈ 'గోల్డెన్ అవర్' ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరుతూ సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగినప్పుడు భయపడకుండా వెంటనే స్పందించి, క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి సమీప ఆసుపత్రికి తరలించాలని ఎస్సై కోరారు. జనవరి 1 నుంచి 31 వరకు సాగిన ఈ మాసోత్సవాల్లో హెల్మెట్, సీటు బెల్టు ధారణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై విస్తృతంగా ప్రచారం నిర్వహించామన్నారు. రోడ్డు క్రమశిక్షణ పాటించడం ద్వారానే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. రోడ్లపై ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను గమనిస్తూ అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు. నిబంధనలు పాటించడం ద్వారానే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు క్రమశిక్షణను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని కోరారు. ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు నెల రోజులుగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా మాసోత్సవాలు శనివారంతో ముగిసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.




# ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కార్యక్రమం

- హెల్మెట్ స్వీట్ బెల్టు తప్పనిసరి పెట్టుకోవాలి

**మద్దిరాల నీలగిరి వార్త ఫిబ్రవరి 1**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో శనివారం స్థానిక ఎస్సై వీరన్న ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జాతీయ రహదారిపై ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులకు స్థానిక ప్రజలకు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించారు రోడ్లపై ఏర్పాటు చేసిన గమనిక బోర్డులు గుర్తులను గమనిస్తూ వెళ్లాలని వాహనాలు జాగ్రత్తగా నడపాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ సీటు బెల్టు తప్పనిసరి పెట్టుకోవాలని సూచించారు రోడ్లను గమనిస్తూ వాహనాలు నడపాలని అలా నడిపిన యెడల రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరసోములు మహిళా కానిస్టేబుల్ అప్రిన తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లోని బోదులబండ లో నిర్వహించిన సీఎం కప్ మండల -స్థాయి పోటీలు శనివారం విజయవంతంగా ముగిశాయి. 30, 31 రెండు రోజల పాటు నిర్వహించిన పోటీలకు విశేష స్పందన లభించింది. మొత్తం 6 కస్టర్ల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, టోటో-వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో జరిగిన పోటీ రసవత్తరంగా జరిగాయి. విద్యార్థులకు రెండు రోజుల పాటు పెందుర్తి మధుసూదన్రావు మెమోరియల్ ట్రస్టు వారు భోజన వసతి తో పాటు బహుమతులు ప్రధానం చేశారు. దాదాపు రూ.65 వేల ను క్రీడల నిర్వహణ వి అందించి దాతృత్వం ను చాటుకున్నారు. మండల స్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ముగింపు సందర్భంగా విజేతలకు బహుడుతుల ఫ్రీధానం చేశాడు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి. వెంకటేశ్వరు మండల ద్యాశాతావరచూపిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సర్పంచ్ కట్టెకోల నాగార్జురావు, క్రీడల నిర్వహాణ ఆర్గనైజర్ కార్యదర్శి డి.రామకృష్ణ, హెచ్ఎం. నిర్మలాకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు షాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ఇరుముడి కార్యక్రమం ఊరూరా... అమ్మా శరణం. తిరుపతమ్మ శరణాలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం తిరుపతమ్మ మాలధారణ ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. 41 రోజులు పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షను పూర్తి చేసుకున్నారు. మండలం లోని వారేపల్లి, నేలకొండపల్లి, పైనంపల్లి తదితర గ్రామాలలో మాలధారణ భక్తులు ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఇరుముడి సందర్భంగా భక్తులు అటా, పాటలతో సందకి చేశాడు, ప్రతీ ఊదూరా... అమ్మ కరణం తిరుపతమ్మ శరణం అంటూ శరణ ఘోషను వినిపించారు. కొత్తకొత్తూరు లో జరిగిన కార్యక్రమంలో గురుస్వామి పులిపాటి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పర సర్పం రాదాకృష్ణ, గుగులోత్ వెంకటి, దీపిక తదితరులు పాల్గొన్నారు. గురుస్వామి పులిపాటి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, గుగులోత్ వెంకటి, దీపిక తదితరులు పాల్గొన్నారు. నాచేపల్లి లో సర్పంచ్ మౌనిక, తేజావత్ గిరిస్వామి, నెహ్రూ, నరేష్, మహేష్, పుల్లయ్య, నగేష్, గణేష్, సైదులు, సాయి, అంజి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# చందుర్తి లో సీఎం కప్ విజేతలకు బహుమతులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి జెడ్పి స్కూల్లో సీఎం ప్రోగ్రాం బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఈఓ రమ సర్పంచులు అనంతపల్లి ఆశిరెడ్డిపల్లి తిమ్మాపూర్ చిలక బాబు బొజ్జ మల్లేశం కపిల శంకర్ మనిషా శ్రీనివాస్ రెడ్డి చందుర్తి ఎస్సై జె రమేష్ ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సంఘం ప్రతినిధులు

- తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్ను శనివారం స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం రాధ, తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎం రాధా మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ముద్రించడం అభినందనీయమన్నారు. క్యాలెండర్ ఆకర్ష ణయంగా ఉండడంతో పాటు క్యాలెండర్ లో ఉన్న సమాచారం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కా రానికి కృషి చేయడం, నిత్యం రైతుల వెన్నంటే ఉండడం, వారి సాధక బాధల్లో పాలుపంచుకోవడం ప్రశంస నీయమ న్నారు. భవిష్యత్తులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పై అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నర్సింహారావు, మారుతి కొండలరావు, మోటాపురం సర్పంచ్ ఏలూరి రామారావు, ఎలమద్ది లెనిన్, ఏఈఓలు శిరీష, ఇతర రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట మున్సిపల్‌లో కాంగ్రెస్ భారీ మెజార్టీ ఖాయం

- కాంగ్రెస్ కు ఓటేసేందుకు ఓటర్లు సిద్ధం.
- మంత్రి పొంగులేటి ధీమా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం వర్ధన్నపేట పట్టణంలోని మున్సిపల్ ఎన్ని కల ప్రచార కార్యాలయంలో ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచారపౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ పాల్గొ న్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజ యం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంగా కాంగ్రె స్ పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు.పదేళ్లపాటు బి ఆర్ స్ పాలన పై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయింది గత ఎన్నికల, ఫలితాల తర్వాత ఆ ప్రభావం పట్టణ రాజకీయాల్లోనూ స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు తప్పకుండా గెలుస్తారన్న నమ్మకంతోనే ఎక్కువ మంది టికెట్లు ఆశిస్తున్నారని చెప్పారు. టికెట్ దక్కని వారు కూడా దీనిని అర్థం చేసుకో వాలని, పార్టీ అధికారంలో ఉన్నందున ప్రతి కార్యకర్తకు పార్టీ న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణ అభివృద్ధి కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు స్థలాలు ,ఇంటిగ్రేటెడ్ స్కూలు, విసన్నపేట కేంద్రంలోనే ప్రభుత్వ హస్పటల్, పలు అభివృద్ధి పనులకు అడిగిన వెంటనే స్పందించి పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి కి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరికీ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందుతాయని ప్రతి ఒక్కరు గెలిచే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, అధికార ప్రతినిధి శేఖర్ రావు, ఐలోని గుడి చైర్మన్ ,వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ తో పాటు పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ , వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యం, ఐలోని మండల అధ్యక్షుడు మహేష్, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీను, మహిళా అధ్యక్షురాలు మరియు యువజన విభాగ అధ్యక్షుడు, పట్టణ యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పైనంపల్లిలో భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ 'తిరుముడి'

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య స్వామి తిరుముడి వేడుకలు కన్నులపండువగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తహసీల్దార్ (ఎంఆర్ఓ) వెంకటేశ్వర్లు, ఎంఈఓ చలపతిరావు, ఆర్ఐ మధు హాజరయ్యారు. వారితో పాటు స్థానిక ఉపాధ్యాయులు బెల్లంకొండ చంద్రిక, కొత్త లత తదితరులు పాల్గొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క తిరుముడి కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# జనసేన నాయకులు పరామర్శ

**కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి**

చాగల్లు - చాగల్లు మండలం మార్కొండపాడు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం శర్మ ఇటీవల చేతికి సర్జరీ చేయించుకున్నారు వారిని తాళ్లపూడి మండల జనసేన నాయకులు శనివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు తాళ్లపూడి పట్టణ అధ్యక్షులు అయితంమణికంఠఉత్తమ రైతు పుప్పాల సత్యనారాయణ ప్రక్కిలంక వైస్ ప్రెసిడెంట్ విత్తం.నానివేగేశ్వరపురం అధ్యకులు దేవన సత్యనారాయణ మండలప్రదన కార్యదర్శి దుసనపూడి రామాంజనేయులు పోతుల దుర్గా ప్రసాద్ గజ్జరం అధ్యక్షుడు అవుడు కృష్ణ సీనియర్ నాయకులు బరిగంటి శ్రీను పరామర్శించారు.



# వర్ధన్నపేట మున్సిపల్ గెలుపే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన డిసిసి అధ్యక్షుడు ఆయూబ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వర్ధన్నపేట పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నిర్ణయించిన మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు నామినేషన్ పత్రాలను అందజేస్తూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు దిశానిర్దేశం చేశారు.డిసిసి అధ్యక్షుడు ఆయూబ్ మాట్లాడుతూ, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులు పార్టీ కార్యకర్తలందరినీ కలుపుకొని సమిష్టిగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఐక్యతతో ముందుకు సాగితే మున్సిపాలిటీ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు, మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్‌తో పాటు యూత్ అధ్యక్షుడు భాను ప్రసాద్, మైనారిటీ నాయకులు మహమ్మద్ కమలుద్దీన్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శనివారం పూర్తి చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, భారతి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఒకే బైక్‌పై ఐదుగురు మైనర్ల ప్రయాణం - తల్లిదండ్రుల సమక్షంలో పోలీసుల కౌన్సెలింగ్

- వేములవాడ టౌన్ సి.ఐ వీరప్రసాద్ ట్రాఫిక్ ఎస్.ఐ సముద్రాల రాజు సమక్షంలో ప్రత్యేక కౌన్సెలింగ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కుతూ మైనర్లు ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న ఘటనపై పోలీసులు సీరియస్‌గా స్పందించారు. ఒకే ద్విచక్ర వాహనంపై ఐదుగురు మైనర్లు ఎక్కి, మితిమీరిన వేగంతో (ఘంప్త్ర ఐతీఅజ అఅస్త్ర) ప్రయాణిస్తూ తోటి వాహనదారులను భయాందోళనకు గురిచేసిన సంఘటన పోలీసుల దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన వేములవాడ టౌన్ పోలీసులు, సదరు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, వేములవాడ టౌన్ సి.ఐ (జ×) వీరప్రసాద్ మరియు ట్రాఫిక్ ఎస్.ఐ (రా×) సముద్రాల రాజు సమక్షంలో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.



**కౌన్సెలింగ్ ముఖ్య అంశాలు:**

ప్రాణహాని: ఒకే బైక్‌పై ఐదుగురు ప్రయాణించడం వల్ల వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని, ఇది ప్రాణాలకే ముప్పు అని పోలీసులు వివరించారు.

చట్టపరమైన చర్యలు: డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాలు నడపడం మోటారు వాహన చట్టం (వీ౦ ాామ్) ప్రకారం నేరమని తెలిపారు.

**తల్లిదండ్రుల బాధ్యత:**

పిల్లల అల్లరిని ఉపేక్షించి వాహనాలు ఇస్తే, జరిగే అనర్థాలకు, చట్టపరమైన కేసులకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**పోలీసుల హెచ్చరిక:**

"తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వకూడదు. పట్టణంలో రాష్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే ఇకపై కఠిన చర్యలు తీసుకుంటాం. మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులు లేదా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం," అని టౌన్ సిఐ వీరప్రసాద్ స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సమావేశం విజయవంతం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 ముగింపు సమావేశం సందర్భంగా, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సూచనల మేరకు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ నాయకత్వంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీ, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు భాగస్వాములై విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల నుంచి హెవీ వెహికల్ డ్రైవర్ల వరకు, ఆర్టీసీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు సహా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించామని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ మాట్లాడుతూ, 2030 నాటికి రోడ్డు ప్రమాదాలను 50 శాతం మేర తగ్గించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యానికి అనుగుణంగా రవాణా శాఖ పలు చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. సమాజంలో ఒక రోజులోనే మార్పు రావడం సాధ్యం కాదని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరియు ప్రజల సహకారంతో రాబోయే కాలంలో తప్పకుండా మంచి మార్పు కనిపిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాలో ముఖ్యంగా ద్విచక్ర వాహన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు



నడపడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం వంటి అంశాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. ఈ ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ద్విచక్ర వాహనదారులకు సంవత్సరం పొడవునా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ముగింపు సమావేశంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు, మోమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఏ మెంబర్ ఇజాజ్ ఖాన్, రవాణా శాఖ అధికారులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలపై ఎమ్మెల్యే కీలక విలేకరుల సమావేశం

- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలపై కీలక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపాలిటీలో గత రెండేళ్లుగా అవినీతి జరగనివ్వడం లేదు. గత పాలకుల హయాంలో మున్సిపాలిటీలో భారీగా అవినీతి జరిగింది. టెండర్ల పేరిట ఉచితంగా పంపిణీ చేయాల్సిన నీటికి మున్సిపాలిటీలో బిల్లులు తీసుకున్నారు. చేయని పనులు చేసినట్లు, వేసిన రోడ్లపై మళ్ళీ రోడ్లు వేస్తూ గత పాలకులు మున్సిపాలిటీలో 70 కోట్ల అప్పుల ఊబిలోకి మార్చారు. నేను గెలిచిన రెండేళ్లలో ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రజల నుంచి రావలసిన పన్నుల ద్వారా రూ.30 కోట్ల అప్పుల భారం తగ్గించాను. ఇంకా రూ.40 కోట్ల అప్పు ఉంది. కామారెడ్డి పట్టణంలో వరదలు వస్తే ప్రభుత్వానికి రూ.10 కోట్ల ప్రతిపాదనలు పంపితే రూ.కోటి మాత్రమే మంజూరు చేశారు.. 2022 సంవత్సరంలోనే అమృత్ 2.0 స్కీం కింద గత ప్రభుత్వమే 83 కిలోమీటర్ల పైప్ లైన్ కోసం రూ.93 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇప్పటివరకు సగానికి పైగా పనులు పూర్తయ్యాయి .ఆ పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభిస్తూ తానే మంజూరు చేసానని షబ్బీర్ అలీ చెప్పుకుంటున్నారు.. మాజీ సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తారని 93 కోట్ల ప్రొసీడింగ్ ఇచ్చారు. టుఫిడ్ కో ద్వారా గతంలో మాజీ ఎమ్మెల్యే రూ.23.50 కోట్ల నిధులు మంజూరు తెచ్చారు.నాటి రోడ్లను మార్పులు చేసి కొత్తగా మంజూరు తెచ్చి తామే తెచ్చామని చెప్పుకుంటున్నారు.యూఐ డి ఎఫ్ కింద 18.70 కోట్లు ఈ ప్రభుత్వం మంజూరు చేసింది.. వచ్చిన నిధులతో ప్రజలకు ఉపయోగపడేలా నేను చేసిన ప్రతిపాదనలు ఇతర పనులకు మళ్లిస్తే మళ్ళీ వెళ్లి గొడవ చేస్తే రివైజ్ చేసి పంపితే టెండర్ కూడా అయింది.ఎమ్మెల్యే ఎక్కడున్నాడు.. ఏం చేస్తున్నాడు అని మాట్లాడుతున్నారు, తాను చేసిన పనులు గొప్పలు చెప్పుకోవడం లేదని, అలా చెప్పుకుంటేనే ఉన్నట్టా.నలుగురిని వెంటేసుకుని, నాలుగు కార్లలో తిరిగితేనే పని చేసినట్టా, సర్వే నంబర్ 6 లో కబ్జాలను తొలగించి రైతులకు అందుబాటులోకి తెచ్చాం. ఆ కబ్జాల వెనక లేని లీడర్ లేదు. రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సబ్ లైటింగ్ ఏరియా, మూడు ఫ్లై ఓవర్ల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే అధికారులు సర్వే కూడా పూర్తి చేశారు. కామారెడ్డికి వచ్చే రింగ్ రోడ్డు ఎక్కడ అనేది చెప్తే అమాయక రైతులను రింగు రోడ్డులో భూమి పోతుందని తక్కువ ధరకు భూములు కొనే అవకాశం ఉందని ఎక్కడ రోడ్డు వేసేది చెప్పడం లేదు. దానికి సంబంధించిన డిపిఆర్ కూడా కేంద్రానికి ఇవ్వడం జరిగింది.. వెరైఫికేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. రైల్వే మడిగెల తొలగింపు కోసం మూడు నోటీసులు జారీ అయ్యాయి.. ఇంచార్జి మంత్రి వద్దకు వెళ్లి మడిగెలు ఎక్కడికి పోకుండా చేసానని చెప్పుకుంటున్నారు.మున్సిపల్ ఎన్నికల వరకు ఆగాలని, ఎన్నికల తర్వాత పాలకవర్గం నిర్ణయం తీసుకుంటుందని ఇంచార్జి మంత్రి తెలిపారు.. కామారెడ్డిలో ఏ కార్యక్రమం అయినా సమాచారం ఇవ్వకుండా చేస్తున్నారు.. ఇంచార్జి మంత్రి ఉన్నారు కదా, ప్రభుత్వం తమదే కదా అని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు.సమయానికి అడిషనల్ కలెక్టర్ తో ఫోన్ చేయిస్తున్నారు. పనులు జరగాలని, ప్రజలకు నష్టం కలగవద్దని మాత్రమే సైలెంటుగా ఉన్నా , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీకి ఒక్కొక్క చెక్కు ఇవ్వడానికి రూ.2 వేల నుంచి రూ.5 వేలు తీసుకుని ఇస్తున్నారు. తనవద్ద పేర్లతో సహా ఆధారాలు ఉన్నాయి.ఇది అబద్ధమని ఎవరైనా చెప్తే తాను మరొక ప్రెస్ మీట్ పెట్టి వివరాలన్నీ చెప్త ,సాధారణ ప్రజల వద్ద రూ.20 వేలు తీసుకున్నారు.. ఒక లీడరే ఆరునెలల్లో నాలుగు లక్షలు తీసుకున్న పేర్లు కూడా చెప్తా, రెండేళ్లలో తాను ఎవరి దగ్గరా రూపాయి తీసుకోలేదు. టేక్రియాల్ నుంచి నర్సన్నపల్లి వరకు డివైడర్లు కట్టి లో క్వాలిటీ కేబుల్ తో సెంట్రల్ లైటింగ్ వేసారు. ఫలితంగా కేబుల్ చెడిపోయి 20 రోజులు కరెంట్ లేకుండ పోయింది. కొత్త కేబుల్ వేయాలంటే రూ.80 లక్షలు కావాలి.



నామమాత్రంగా చేయించాలంటే రూ.8 లక్షలు అవసరం దానికోసం అధికారులతో మాట్లాడి చేయించేసరికి 20 రోజుల సమయం పడితే ఎమ్మెల్యే ఎక్కడున్నాడు అని అడిగారు.మున్సిపల్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తున్నాము, విద్యుత్ బకాయిలు చెల్లించాము.. కార్మికులకు ప్రతి నెల జీతాలు ఇస్తున్నాము. మున్సిపాలిటీకి ఏడాదికి రూ.18 కోట్ల ఖర్చు ఉంటే ఆదాయం మాత్రం రూ.6 కోట్లు మాత్రమే ఉంది.కామారెడ్డి అభివృద్ధి చెందినపుడల్లా పైసలు వచ్చే పనులే చేపట్టారు.. గతంలో లే ఔట్లు ఇవ్వడానికి ఎకరానికి రూ.లక్ష వసూలు చేసేవారు.. ప్రస్తుతం వెయ్యి ఎకరాలు రూపాయి లేకుండా లే అవుట్లు చేయించాము. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే చైర్మన్ ఒక్కరేనని, ఒక పార్టీ గెలిస్తే నలుగురు చైర్మన్లు.. మరొక పార్టీ గెలిస్తే తాత, కొడుకు, మనవడు, తాత తమ్ముడు అందరు చైర్మన్లు. రోడ్డు విస్తరణ కోసం నా ఇల్లు కూల్చేసుకుని క్యాంప్ ఆఫీసులో తాను ఉంటున్నా,మసీదు వాళ్ళు కూడా జరగడానికి రెడీగా ఉన్నారు. రాజకీయం చేసి గుడికి సంబంధించిన గోడ కూల్చేసి రోడ్డు వేస్తారట అని మంజూరైన రోడ్డు పనులు కాకుండా అడ్డుకుంటున్నారు. కామారెడ్డి అంటే షబ్బీర్ అలీ అని చెప్పుకుంటారు.. రోడ్డు వెడల్పు కోసం ఆయన ఇల్లు కూల్చేసుకుంటే నిజాయితీ పరుడని చెప్పేవాళ్ళము.. కానీ ఆయన మడిగెలు ఇప్పటికి అద్దెకు ఇస్తున్నారు. రేషన్ షాపు కూడా ఇతరులకు ఇచ్చే పరిస్థితి లేదు. అవినీతి లేని కామారెడ్డి కోసం మాత్రమే నా ప్రయత్నం..కామారెడ్డి పట్టణ ప్రజలు ఆలోచించాలి.ప్రభుత్వ సలహాదారు జీతం లక్ష.. ఆయన పరిధి జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్. ఇది కాదని ఆయన తన జీతం స్లిప్ చూపించాలి.బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మాత్రమే ప్రోటోకాల్ ఉంది. ఆయనకు ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పించింది. షబ్బీర్ అలీ నిజామాబాద్ వదిలి తన ప్రాంతం కామారెడ్డి అని ఇక్కడికి వస్తానని మాటిస్తే ప్రోటోకాల్ పక్కన పెట్టి ఆయన వెనకే ఉంటా.. అలా చేయకపోతే తన పేరు రమణారెడ్డి కాదని సవాల్..భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి వచ్చినా ఆయన గెలుపుకోసం పని చేస్తానని రావాలో, కామారెడ్డిలో ముస్లింలు ఎవరైనా చనిపోతే స్మశాన వాటికకు తీసుకెళ్లేందుకు వాహనం లేదు. ఆయన వర్గానికే ఇప్పటికి ఆ వసతి కల్పించలేదు కానీ రూ.24 లక్షలు పెట్టి వాహన వసతి కల్పించాను. నేను కులసంఘాలు, ఆలయాలకు సుమారు రూ.100 కోట్లు ఇచ్చాను.. మసీదులకు కూడా ఇచ్చానురూ.150 కోట్ల హామీ గురించి అడగడానికి నువ్వెవరు.. అది నా సొంత డబ్బులతో చేపట్టే పని.. దానికి కట్టుబడి ఉన్నా, కల్లాల ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి ఇప్పటికి మూడుసార్లు లేఖలు రాస్తే ఇప్పటికి స్పందన లేదు.కులసంఘాలు, ఆల యాలకు ఇచ్చిన నిధులకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రొసీడింగ్స్ ఇవ్వనని ముందే చెప్పిన మీరు గుడులు, సంఘాలకు ప్రొసీడింగ్స్ ఇచ్చారు.. ఒక్క వెయ్యి రూపాయలైన సొంత నిధులు ఇచ్చారా.. నా సొంత డబ్బులతో చేపట్టే పనులకు మీకేం అవసరం.. అడగడానికి నువ్వెవర. నా హామీ గురించి అడిగే ముందు మీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి. తులం బంగారం ప్రస్తుతం రూ.2 లక్షల వరకు ఉంది.. వచ్చే నెలలో రూ.3 లక్షలు అయ్యేలా ఉంది ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం ఇప్పించండని విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# 35వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థివినోద భాయ్ కి ప్రజల నుండి మంచి స్పందన



**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో 35వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నిట్టు వినోద బాయ్ కి ఇంటింట ప్రచారంలో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. గతంలో మా భర్త నిట్టు వెంకట్రావు సర్పంచ్ గా ఉన్నప్పుడు వార్డును మరియు గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. కావున ఈసారి 35 వ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాపై నమ్మకంతో వార్డు కౌన్సిలర్ గాఅవకాశంకల్పించినందుకువారికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం 35 వార్డులు ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల యొక్క సమస్యలను అడిగి పేరించుకోవడం జరిగిందని వార్డ్ కౌన్సిలర్ వినోదభాయ్ తెలిపారు. ముఖ్యంగా వార్డులు డ్రైనేజీ వ్యవస్థ. త్రాగునీరు సమస్య. వీధిలైట్లు. వృద్ధాప్య వితంతు పెన్షన్లు. సిసి రోడ్లు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉపయోగ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని వినోదభాయ్ వెంకట్రావు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గల్లీ వాసులు కాంగ్రెస్ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

# ఒకే వ్యక్తి రెండు చోట్ల ఓటు హక్కు కలిగించుకొని రెండు చోట్ల పోటీ?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఒకే వ్యక్తి రెండు చోట్ల ఓటు హక్కు కలిగించుకొని అధికారులను ప్రజలను మోసం చేస్తున్న సందీప్ రాథోడ్ నేనావత్ ,కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని పెద్ద గుజ్జుల్ తండా గ్రామపంచాయతీలో గత నెల డిసెంబర్ 14 తేదీన జరిగిన సర్పంచ్ ఎలక్షన్లో సర్పంచ్ కొరకు నామినేషన్ వేసి మళ్లీ విత్ డ్రా చేసుకోవడం జరిగిందని సర్పంచ్ ఎలక్షన్లలో పెద్ద గుజ్జుల్ తండాలో ఆరో వార్డులో ఓటు కూడా వేశాడని సర్పంచ్ ఎలక్షన్లు జరిగి నెల రోజుల వ్యవధిలోనే మళ్లీ కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ దాఖలు వేశాడని ఒకే వ్యక్తి నెలరోజుల వ్యవధిలోనే రెండు చోట్ల పోటీ ఎలా చేస్తాడని అధికారులు ఇతని పైన చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బట్టు మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రెండు చోట్ల ఓటు హక్కు కలిగించుకొని అటు ప్రజలను ఇటు అధికారులను మోసం చేస్తున్నాడని అన్నారు. ఇతని పైన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



# స్టోన్ క్రషర్ల దుమ్ముతో ప్రజలకు నరకయాతన.!!

- సుమారు 10 స్టోన్ క్రషర్ల వల్ల తీవ్ర వాయు కాలుష్యం.
- ప్రయాణికులు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు.
- తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో ఏఈకి వినతి అందించిన కర్రావుల రాంబాబు, కొలిపాక సంపత్.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 31 :**

ధర్మారం ఎక్స్‌రోడ్ సమీపంలో ఉన్న సుమారు పది స్టోన్ క్రషర్ల నుంచి వెలువడుతున్న దుమ్ము కాలుష్యం కారణంగా ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం గాలిలో కలిసే రాతి ధూళి వల్ల శ్వాస సంబంధిత వ్యాధులు, కంటి సమస్యలు, చర్మ సంప్రజల ఆరోగ్యం, క్షేమం దృష్టిలో పెట్టుకుని స్టోన్ క్రషర్లపై తగిన చర్యలు తీసుకుని కాలుష్యాన్ని నియంత్రించాలని కోరుతూ కర్రావుల రాంబాబు, కొలిపాక సంపత్‌లు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ఏఈ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధర్మారం ఎక్స్‌రోడ్ మార్గంలో నిత్యం ప్రయాణించే ప్రజలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కాలుష్య నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన కాలుష్య నియంత్రణ మండలి ఏఈ సానుకూలంగా స్పందిస్తూ, స్టోన్ క్రషర్ల నుంచి వచ్చే దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు పాటించని క్రషర్లపై కఠిన చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు.



# 28వ డివిజన్ అభివృద్ధికి మరోసారి ప్రజల ముందుకు బద్రి రాజు..!!

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 31 :**



గతంలో 1వ డివిజన్ కార్పొరేటర్‌గా ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టినట్టు బద్రి రాజు తెలిపారు. ప్రజల సమస్యలు ఏవైనా, సమయం ఏదైనా ఎల్లప్పుడూ ప్రజల వెంటే ఉండి సేవలందించిన తృప్తి తనకు ఉందని పేర్కొన్నారు.ఇప్పుడు 28వ డివిజన్‌ను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రజల ఆశీస్సులతో మరోసారి ప్రజల సేవకుడిగా ముందుకు వస్తున్నానని తెలిపారు.డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, సమస్యలకు తక్షణ పరిష్కారం, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.మరోసారి తనకు సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను ఆయన కోరారు.

# సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అయితే, ప్రజల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణకు ఎలాంటి ఆటంకం ఉండదని , ప్రజలు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 2వ తేదీన ఐ డి ఓ సి లోని 25 వ రూమ్ నెంబర్ లో దరఖాస్తులను సమర్పించవచ్చునని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ఇంచార్జీ కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బిఆర్ఎస్ నుంచి చల్లా రవీందర్ రెడ్డి నామినేషన్ డివిజన్‌లో ఉత్సాహం

- అభివృద్ధే అజెండాడ ప్రజాసేవే లక్ష్యం : చల్లా రవీందర్ రెడ్డి.
- "మాకు చల్లా రవీందర్ రెడ్డే కావాలి" 50వ డివిజన్‌లో మార్మోగుతున్న నినాదం.
- పనితోనే నాయకత్వం నిరూపించిన చల్లా రవీందర్ రెడ్డి.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 31:**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్‌లో బి ఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా చల్లా రవీందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయడంతో డివిజన్ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా, ప్రజాసేవనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయనకు డివిజన్ ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తోంది. గత సేవలే నేటి బలం అన్నట్లుగా, మాటలకన్నా పనితోనే నాయకత్వాన్ని నిరూపించిన నేతగా చల్లా రవీందర్ రెడ్డి ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. గతంలో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ పనులు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య మెరుగుదలతో పాటు అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన కృషికి ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. సమస్యను గుర్తించడమే కాకుండా, పరిష్కారం దిశగా వెంటనే స్పందించే నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది. ఇంటి సమస్య అయినా, కాలనీ సమస్య అయినా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వేగంగా పరిష్కారం చూపించే నాయకత్వ శైలే ఆయనకు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండే నేతగా చల్లా రవీందర్ రెడ్డి డివిజన్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఇదే సమయంలో 50వ డివిజన్‌లో "మాకు చల్లా రవీందర్ రెడ్డే కావాలి" అన్న నినాదం గట్టిగా వినిపిస్తోంది. అభివృద్ధిని కోరుకునే ప్రజలు ఏకగ్రీవంగా తమ మద్దతును ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకత్వం కాదు, ఎప్పుడూ ప్రజలతోనే ఉండే పాలన తన లక్ష్యమని చల్లా రవీందర్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. గెలుపే కాదు, డివిజన్ అభివృద్ధే నిజమైన విజయం అన్న దృఢ సంకల్పంతో ప్రజల భవిష్యత్తు కోసం తన సేవా ప్రయాణాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు ( ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 4 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను గానికి, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాద్యమాలలో పోస్టులు పేటిన చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# బెల్ట్ షాపులపై దాడి కేసునమోదు

- ఎస్సై బజ్జ మహేష్ కుమార్.

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నప్పటికీ అక్రమంగా మద్యం నిల్వ ఉంచి అధిక ధరలకు మద్యం అమ్ముతున్న బెల్ట్ షాపులపై నమ్మకమైన సమాచారంతో రైడ్ చేసి 2 షాపులపై దాడి నిర్వహించి 4455/- విలువగల మద్యాన్ని సీజ్ చేసి బెల్ట్ షాపు యాజమనులపై కేసులు నమోదు చేయనైనది. ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి అని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.



# రుణాల రికవరీకి వెళ్లిన మెప్మా ఆర్పీపై దాడి

- విధుల బహిష్కరణకు ఆర్పీల పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



రుణ రికవరీకి వెళ్లిన ఆర్పీపై దాడి జరిగింది. ఈ ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని అడ్లూర్ గ్రామంలో చోటు చేసుకుంది. బ్యాంక్ మేనేజర్‌తో కలిసి రుణాల రికవరీ కోసం వెళ్లిన మెప్మా ఆర్పీపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని అడ్లూర్ గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అడ్లూర్ గ్రామానికి చెందిన చంద్రకళ కామారెడ్డి మెప్మాలో ఆర్పీగా పనిచేస్తోంది. అయితే గురువారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో ఐవోబీ బ్యాంక్ మేనేజర్ ఆర్పీకి ఫోన్‌చేసి లోన్ రికవరీ కోసం వెళ్లాలని చెప్పగా ఈ సమయంలో వీలు కాదని చెప్పింది. అయినా రావాల్సిందేనని పట్టుబడడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మేనేజర్‌తో పాటు స్కూటీపై వెళ్లింది. అయితే రుణం చెల్లించే వారి ఇంటికి తాళం వేసి ఉండడంతో మేనేజర్ వెళ్లిపోగా తన స్కూటీపై చంద్రకళ నెమ్మదిగా ఇంటికి వెళ్తోంది. ఆ సమయంలో ముఖానికి మాస్కులు ధరించిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు చంద్రకళను వెనకనుంచి తలపై కర్రతో దాడిచేసి పారిపోయారు. స్కూటీపై నుంచి కిందపడిన చంద్రకళ మళ్లీ తేరుకుని ఇంటికి వెళ్లింది. శుక్రవారం తలనొప్పిగా ఉండడంతో ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లగా పరిస్థితి క్రిటికల్ గా ఉందని వైద్యులు తెలిపారు.

పీడీ పరిధిలో పని చేస్తున్న మహిళా ఆర్పీపై దాడి జరిగితే పీడీ నుంచి సానుకూల స్పందన రాకపోవడం బాధాకరమని ఆర్పీలు వాపోయారు. ఆర్పీ చంద్రకళ చికిత్సకు లక్షల్లో ఖర్చవుతుందని, ఆర్పీలందరూ చందాలు వేసుకుని వచ్చిన డబ్బుతో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఒక ఆర్పీపై దాడి జరిగితే సంబంధిత మేనేజర్ తనకు ఏ సంబంధం లేదని చెప్పడం సరికాదని, పీడీ తీరు కూడా బాధాకరమని వారన్నారు. దాడికి గురైన ఆర్పీకి న్యాయం చేయాలని, చికిత్సకు అయ్యే ఖర్చు అధికారులు సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా రికవరీ కోసం తమను పిలవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమకు సెక్యూరిటీ లేదని, తమకు న్యాయం జరిగే వరకు తమ విధులకు హాజరుకాబోమని తేల్చి చెప్పారు. ఈ విషయమై పీడీ శ్రీధర్ రెడ్డిని ఫోన్‌లో వివరణ కోరగా తాను వేరే చోట ఉన్నానని బదులిచ్చారు.

# కెసిఆర్‌కు నోటీసుల పేరుతో వేధింపులు

- నేడు తెలంగాణలో నిరసనలకు కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,జనవరి31నీలగిరి వార్త:**

సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా కేసీఆర్‌ను వేధిస్తున్నందుకు నిరసనగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు నేతలు నిరసన ప్రదర్శనలు చేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్రమంతటా శాంతియుతంగా ఆందోళనలకు దిగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని సూచించారు. నిరసనల్లో భాగంగా ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీలు నిర్వహించనున్నాయి. నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నారు. ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయనున్నారు. మాజీ మంత్రులు, సీనియర్ నేతలు, పార్టీ శ్రేణులు ఆందోళనల్లో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిరసనలు శాంతియుతంగా చేయాలని, పోలీసులతో ఘర్షణలు వద్దని సూచించారు.

# పేద రోగులకు అండగా నిలుస్తూ మెరుగైన వైద్యం కోసం అండగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



పార్టీలకు, కులాలకు, మతాలకతీతంగా తన నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మెరుగైన వైద్యం అందించడమే తన ఆశయంగా అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సాయం అందిస్తూ తన మనవతా దృక్పథాన్ని చాటుకుంటూ ప్రజా సేవలు ముందుంటున్నారు ఎమ్మెల్యే ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ. అర్బన్ ఎమ్మెల్యేగా పేద రోగికి అండగా నిలిచి ధన్‌పాల్ సూర్యనారాయణ అర్హులైన వారికి ఎల్‌ఓసి పత్రాలను అందజేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన గౌతమ్ నగర్ నివాసి షేక్ బాబు మియా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాద్‌లోని నిమ్స్ , పంజాగుట్ట ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్స చేయించుకున్నారు. దీంతో బాధితుడికి బ్రౌన్ శస్త్రచికిత్స, కొలొస్టోమీ, దీర్ఘకాల ఐసీయూ చికిత్స, రక్త మార్పిడి వంటి వైద్య సేవల కోసం సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుండటంతో, ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి సదరు పేద రోగికి ఎల్‌ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. పార్టీలకతీతంగా ప్రజల ప్రాణాలను కాపాడడమే తన కర్తవ్యం అని ఎమ్మెల్యే పేర్కొంటూ, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర న్యాయవ్యవస్థ ఆధ్వర్యంలో బాలల రక్షణ కార్యక్రమం

- బాల్య వివాహాలు వద్దు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కామారెడ్డి జిల్లా కళాభారతి లో జరిగిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ మరియు మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాధన ఆర్గనైజషన్ వారు కూడా పాల్గొనడం జరిగింది. బాల్య వివాహాలు చేయకూడదు బాల్య వివాహాల వల్ల ఎన్నో ఇబ్బందులు ఉంటాయని బాలల హింస లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించే చట్టాలు గురించి అవగాహన సదస్సులు ఏర్పడ చేస్తున్నామని సాధన ఆర్గనైజర్ సంస్థ కోఆర్డినేటర్ గిరిజ తెలియజేయడం జరిగింది. ఎక్కడ అయినా బాల్య వివాహం జరిగిన 1098 కి సమాచారం ఇవ్వాలి అని చెప్పటం జరిగింది.



# హైదరాబాద్ లో విషాద ఘటన

- రైలు కింద పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**





చర్లపల్లి ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ మధ్య ఈరోజు తెల్లవారుజామున 2:30 గంటల సమయానికి, రైల్వే ట్రాక్‌పై మృతదేహాలను చూసి వాకీటాకీ ద్వారా సమాచారమిచ్చిన గూడ్స్ రైలు లోకోపైలట్. ఘటనా స్థలానికి చేరుకుని మృతులు బోడుప్పల్ ప్రాంతానికి చెందిన పిన్నింటి విజయశాంతి(38), విశాల్ రెడ్డి, చేతన రెడ్డిలుగా గుర్తించిన పోలీసులు. విజయశాంతి తన కూతురు చేతన(ఇంటర్ సెకండ్ ఇయర్), కొడుకు విశాల్ రెడ్డి(ఇంటర్ ఫస్ట్ ఇయర్)లతో కలిసి ఉంటుందని, ఆమె భర్త సురేందర్ రెడ్డి నెల్లూరులో ఉంటున్నాడని పోలీసుల నిర్ధారణ. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులుహైదరాబాద్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. చర్లపల్లి- ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య రైలు కిందపడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుల్లో తండ్రి, తల్లి, కుమార్తె ఉన్నట్లు సమాచారం. వీరిని బోడుప్పల్ హరిత హారం కాలనీకి చెందిన పి.సురేందర్‌రెడ్డి, విజయ, చేతనరెడ్డిగా గుర్తించారు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు జీఆర్పీ క్రైమ్ నంబర్ 57/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్ హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు సంబరాల నిర్వహణకు సాధారణ నిధుల వినియోగం పై సభ్యుల అభ్యంతరం అరవై ఏళ్ల ఉత్సవాలకు మున్సిపాలిటీ సాధారణ నిధుల వినియోగించకుండా ప్రజల అవసరాలకు వినియోగించాలంటూ పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం తెలియజేశారు. కొవ్వూరు పురపాలక సాధారణ సర్వ సభ్య సమావేశం చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అజెండా మొదటి అంశంగా పురపాలక సంఘం ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయ్యి 61 సంవత్సరం లో అడుగిడిన సందర్భంగా మూడు రోజుల సంబరాలు నిర్వహించాలని, దానికి సాధారణ నిధుల నుండి 25 లక్షలు ఖర్చు చేయాలని ప్రతిపాదించగా వైస్ చైర్మన్ మన్నే పద్మ దీనికి అభ్యంతరం తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ సాధారణ నిధులను ఉపయోగించటంపై ఆవిడ అభ్యంతరం తెలిపారు. కౌన్సిలర్ కంఠమణి రమేష్ మాట్లాడుతూ ఈ ఉత్సవాలు 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా జరుపుకుంటే బాగుండేదని, ఇప్పుడు కొవ్వూరు మున్సిపాలిటీ ఏర్పడి 61 సంవత్సరం అవుతుందని గుర్తు చేశారు సాధారణ నిధుల నుండి కాకుండా ప్రత్యేక



గ్రాంట్ ద్వారా సంబరాలు నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. దీనిపై చర్చ అనంతరం ఫిబ్రవరి మొదటి వారంలో అత్యవసర సమావేశం నిర్వహించుకుని మరోసారి చర్చించామని చైర్ పర్సన్ భావన రత్నకుమారి వాయిదా వేశారు. కొవ్వూరు పురపాలక సంఘ పరిధిలో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణం కొరకు సుమారు మూడు కోట్ల రూపాయల పనులకు ఎమ్మెల్యే, అఫీషియల్ మెంబర్ ముప్పిడి వేంకటేశ్వర రావు ప్రతిపాదన పంపగా వాటిని కాన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో ఎజెండా లోని 23 అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపి, పలు అంశాలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్, మెడికల్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# జనసేన నాయకుడు ఆర్థిక సహాయం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరుమండలందేచర్లగ్రామం లోఇటీవలమట్టాసత్యనారాయణ బైక్ మీద ఇంటికి వస్తుండగా యాక్సిడెంట్ జరిగి మృతి చెందారు. గత కొంతకాలంగా ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందన్న విషయం తెలుసుకున్న ఐ పంగిడి జనసేన పార్టీ నాయకుడు చౌటుపల్లి శివ శనివారం వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మరియుఆ కుటుంబశీలో ఇద్దరు ఆడపిల్లలు చదువులకు బాధ్యత తీసుకోవడం జరిగింది.ఆ ఆడపిల్లలు ఎంత చదువుకుంటారో అంత చదివించే బాధ్యత నాది అని చౌటిపల్లి శివ ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో రాచూరి శ్రీనివాస్ , పేపకాయలు వీరన్న గారు, చౌటుపల్లి సత్తిపండు ,డాక్టర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డీఎన్ఎల్ ప్రసాద్ , చౌటుపల్లి రాంబాబు , పేపకాయల వాసు తోట మల్లేష్ అడపా వీరన్న తోట గణేష్ , నర్రా వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాలను ప్రచారంలో చంద్రబాబు దిట్ట తలారి వెంకట్రావు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు తప్పులను ఒప్పులుగా, అబద్ధాలను నిజాలుగా ప్రచారం చేయడంలో చంద్రబాబు దిట్ట అని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని వైఎస్ఆర్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జి తలారి వెంకటరావు అన్నారు. కొవ్వూరు లో తిరుమల తిరుపతి లడ్డు లో కల్తీ లేదని సిట్, సుప్రీంకోర్టు నివేదిక ఇవ్వడంతో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తలారి వెంకట్రావు స్థానిక బసివి రెడ్డి పేట లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పవిత్రమైన వెంకటేశ్వర స్వామి లడ్డును రాజకీయాలకు వాడుకోవడం సబబు కాదని, లడ్డు పవిత్రతను సిట్ తేల్చిందని లడ్డూలో ఏ విధమైన జంతు కొవ్వులు కలవలేదని స్పష్టంగా తెలియజేశారని అన్నారు. రాజకీయాలకు పవిత్ర వెంకటేశ్వర స్వామిని వాడుకుంటే చంద్రబాబు పతనం తప్పదని, కూటమి ప్రభుత్వం సర్వనాశనం అవుతుందని అన్నారు. చేసిన తప్పును తప్పిపుచ్చుకోవడానికి టిడిపి శ్రేణులు రసాయనాలు ఉన్నాయని అనటం వారి పతనానికి తొలి మెట్టుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి పట్టణ, మండల కన్వీనర్లు చిట్టూరి అన్నవరం, వెంపాటి సురేష్, మాజీ



ఎమ్మెల్సీ కోడూరు శివరామకృష్ణజిల్లా మాజీ ప్రసార కమిటీ అధ్యక్షుడు తోట రామకృష్ణ నాయకులు బండి పట్టాభి రామారావు, గండ్రోతు సురేంద్ర, ఉప్పులూరి సూరిబాబు, జుట్టా ఏడుకొండలు, దేవగుప్తాపు లక్ష్మణ రావు, వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : కొవ్వూరు మండలం కాపవరం పంచాయతీ గోవర్ధనగిరి మెట్ట గ్రామం లో శనివారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన అందరికీ ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ప్రతి కుటుంబం ఆనందంగా సంతోషంగా ఉండాలని కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు కొవ్వూరు మండల టిడిపి ఉపాధ్యక్షులు ఎరుబండి వీర వెంకట్రావు , ఏఎంసీ డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్ జొన్న బాలకృష్ణ పెండ్యాల శ్రీను , చీకట్ల సతీష్ , వరిగేటి దనియేలు , ఎరుబండి సురేష్ , కంటిపూడి శ్రీను , చౌటపల్లి సూర్యనారాయణ , మేకల శ్రీనివాస్ , ఉప్పులూరు చిరంజీవి కొక్కిరిపాటి రాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# 12 ఏళ్ల పూర్తి సందర్భంగా చంద్ర మౌళీశ్వర స్వామికి మహా కుంభాభిషేకం సాయిబాబా గుడి, నెహ్రూ బజార్

నీలగిరి వార్త:మార్కాపురం జిల్లా

మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్లో ఉన్న శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం ప్రాంగణంలో వెలిసిన చంద్ర మౌళీశ్వర దేవాలయం (శివాలయం) ప్రతిష్ట జరిగి పన్నెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గంగా పార్వతి సమేత చంద్ర మౌళీశ్వర స్వామికి ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో ఘనంగా మహా కుంభాభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మందిరం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాలను మందిరం అర్చకులు బ్రహ్మర్షి మైలటూరి రవి శంకర శర్మ నేతృత్వంలో వేద పండితులు, ఋత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1, 2 తేదీలలో గణపతి పూజ, కలశస్థాపన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, గణపతి హోమం, చతుర్వేద స్వస్తి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాల కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.ఫిబ్రవరి 3వ తేదీన మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మహా కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి హోమం, శివ పార్వతుల శాంతి కల్యాణం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం పట్టణ పురవీధులలో స్వామివారి ఊరేగింపు ఘనంగా జరగనుందని, భక్తులకు ప్రసాద వినియోగం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కార్యదర్శి గోపాలుని హరి హర రావు, కోశాధికారి పి.వి.యల్.ఎన్. నాగరాజు, కార్యక్రమ నిర్వాహకులు వై. ధనలక్ష్మి తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మహా పుణ్య కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని వారు కోరారు.









# అక్రమంగా గోవులు తరలిస్తున్న వాహనం సీజ్

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు గోవులను అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కులు కొత్త మార్గాలను ఎన్నుకున్నారు. శనివారం కొవ్వూరు పోలీసు వలపన్ని గామన్ వంతెన టోల్ గేట్ వద్ద స్వాధీనం చేసుకున్న వాహనాన్ని చూస్తే విస్తుపోవాల్సిందే...తుఫాన్ వాహనం లో అడుగున కాళ్లు కట్టి తొమ్మిది గోవులను ఉంచి, గృహోపకరణాలు తరలిస్తున్నట్టుగా పైన పాత సామాన్లు, కొబ్బరి చిప్పలు నింపిన బస్తాలను ఉంచి తరలిస్తున్నారు. పక్క సమాచారం అందుకున్న కొవ్వూరు పట్టణ సీఐ విశ్వం తన సిబ్బందితో వెళ్లి వాహనాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. తుని నుంచి విజయవాడ కు గోవులను తరలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.





# గ్రూప్1 లో ఎంపికైన మార్కాపురం వాసి ఒద్దుల సుజిత్ రెడ్డి

నీలగిరి వార్త:మార్కాపురం జిల్లా

మార్కాపురం పట్టణానికి చెందిన ఒద్దుల సుజిత్ రెడ్డి గ్రూప్1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా ఎంపికై పట్టణానికి గర్వకారణంగా నిలిచారు.సుజిత్ రెడ్డి తండ్రి ఒద్దుల వెంకట వీరారెడ్డి మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కుమారుడు సాధించిన ఈ ప్రతిష్ఠాత్మక విజయంపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సుజిత్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన విజయం యువతకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.





# యద్దన పూడి సూర్య నారాయణ మూర్తి స్మారక అవార్డ్ అందుకున్న అప్పన రాజా

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి సామాజిక స్పృహ ,బాధ్యత కలిగిన సీనియర్ పాత్రికేయు లు కీ.శేషు యద్దనపూడి సూర్య నారాయణ మూర్తి స్మారక అవార్డ్ కి అర్హత ఉన్న సీనియర్ జర్నలిస్ట్ అప్పన రాజా అని రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కార్యదర్శి చావా రవి అన్నారు. యద్దన పూడి సూర్య నారాయణ మూర్తి స్మారక జిల్లా ఉత్తమ జర్నలిస్ట్ కార్యక్రమంలో భాగంగా శనివారం తాడేపల్లి గూడెం లో మండల పరిషత్ సమావేశ మందిరంలో రాజా ను ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ కార్యదర్శి డి.సోమ సుందర్ , యద్దనపూడి సూర్య నారాయణ మూర్తి కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు, సుబ్బారావు ,యంపి డి వో చంద్ర శేఖర్ చేతుల మీదుగా జిల్లా స్థాయిలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అప్పన రాజా మాట్లాడుతూ 35 సంవత్సరాల జర్నలిస్ట్ వృత్తి లో ఈరోజు మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నకూటి ప్రమోద్ కుమార్, సాక్షి సత్యనారాయణ, ఆంధ్రజ్యోతి గుప్త, బ్రహ్మానందం, శ్రీనివాస్, భాస్కర్, చినబాబు తదితరులు పాల్గొన్నారు.



# యువకుడిని కాపాడిన పోలీసులు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు గోదావరి లో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన యువకుడిని కొవ్వూరు పోలీసులు రక్షించిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజమహేంద్రవరం మోరంపూడి వెంకటేశ్వర నగర్ కు చెందిన 20 ఏళ్ల నర్వ విశ్వ తేజ అనే యువకుడు శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో కొవ్వూరు రోడ్ కం రైలు వంతెన పై నుంచి కొవ్వూరు వైపు గోదావరిలో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఇది చూసిన ప్రయాణికులు112 కాల్ కు కాల్ చేశారు. సమాచారం అందుకున్న కొవ్వూరు పట్టణ సిఐ విశ్వం వెంటనే స్పందించి సిబ్బంది, గజ ఈతగాళ్లతో అక్కడికి చేరుకుని యువకుడిని విజయవంతంగా రక్షించి, కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడి నుంచి సమాచారం తెలుసుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బి.టెక్. చివరి సంవత్సరం చదువుతున్న విశ్వతేజ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యకు ప్రయత్నించినట్టు పోలీసులు తెలిపారు.

# టీ20 వరల్డ్ కప్ ప్రోమోలో పాకిస్థాన్‌ను ఒక రేంజ్‌లో ఆడుకున్న ఇండియా



క్రికెట్ ప్రపంచంలో ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. గ్రౌండ్‌లో బాల్ పడకముందే సోషల్ మీడియాలో యుద్ధం మొదలైపోతుంది. ఇక మ్యాచ్ దగ్గరపడుతోందంటే చాలు.. ఇరు దేశాల ఫ్యాన్స్ మధ్య మాటల తూటాలు పేలుతుంటాయి. తాజాగా ఫిబ్రవరి 15న జరగబోయే హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం స్టార్ స్పోర్ట్స్ వదిలిన ఒక వీడియో ఇప్పుడు నెట్టింట మంట పుట్టిస్తోంది. ఈ మధ్యకాలంలో యాడ్స్, ప్రోమోలతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కాస్త ఓవర్ యాక్షన్ చేస్తోంది. ఆస్ట్రేలియాతో సిరీస్ టైమ్‌లో పాత గొడవలను గుర్తుచేస్తూ వాళ్లు వదిలిన వీడియోకి గట్టి కౌంటర్ పడింది. స్టార్ స్పోర్ట్స్ రిలీజ్ చేసిన లేటెస్ట్ టీ20 వరల్డ్ కప్ ప్రోమోలో మన యూట్యూబర్ అభిషేక్ మల్హన్ (ఫుక్రా ఇన్సాన్) పాకిస్థాన్ ఫ్యాన్‌ని ఓ రేంజ్‌లో ట్రోల్ చేశాడు. మన జెర్సీలు వేసుకున్న ఫ్యాన్స్‌తో కలిసి అభిషేక్ వేసిన సెటైర్లు మామూలుగా లేవు. “ఇండియా మీద గెలవడం మీవల్ల కాదులే” అనేలా ఉన్న ఈ వీడియో.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పాకిస్థాన్ పాత “మౌకా” యాడ్స్‌కి ఇది పర్ఫెక్ట్ రివెంజ్ అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రోమోలో అంత కాన్ఫిడెన్స్ కనిపించడానికి కారణం లేకపోలేదు. రీసెంట్ రికార్డులు చూస్తే పాకిస్థాన్ పరిస్థితి దారుణంగా ఉంది. మొన్న జరిగిన ఆసియా కప్‌లో ఇండియా ఏకంగా మూడుసార్లు (గ్రూప్ స్టేజ్, సూపర్ 4, ఫైనల్ రౌండ్స్ కలుపుకొని) పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. గత 15 ఏళ్ల రికార్డ్స్ తీస్తే.. రెండు జట్ల మధ్య జరిగిన 32 మ్యాచ్‌ల్లో ఇండియా ఏకంగా 24 సార్లు గెలిచింది. ఎప్పుడో అరుదుగా, పొరపాటున పాకిస్థాన్ గెలిస్తే



అది ‘అప్సెట్’ కింద లెక్కే తప్ప, వాళ్ల డామినేషన్ ఎక్కడా కనిపించడం లేదు. ఆసియా కప్ గెలిచాక జరిగిన డ్రామా అంతా ఇంతా కాదు. పొలిటికల్ కారణాల వల్ల ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధికారుల చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవడానికి భారత క్రికెటర్లు ఇష్టపడలేదు. అందులో పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చైర్మన్ మొహ్సిన్ నక్వీ కూడా ఉండటంతో, డిప్లొమాటిక్ టెన్షన్స్ గ్రౌండ్‌లో కూడా క్లియర్‌గా కనిపించాయి. ఈ గొడవలన్నీ ఫిబ్రవరి 15న జరగబోయే మ్యాచ్‌ను మరింత సీరియస్‌గా మార్చేశాయి. వచ్చే నెల 15న జరగబోయే ఈ బిగ్ ఫైట్‌కి శ్రీలంకలోని కొలంబో వేదిక కానుంది. ‘హైబ్రిడ్ మోడల్’లో భాగంగా పాకిస్థాన్ ఇండియాకి రాకపోవడంతో, ఈ మ్యాచ్‌ను కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో నిర్వహిస్తున్నారు. దీంతో శ్రీలంక ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. దేశాధినేతలకు ఇచ్చే రేంజ్ సెక్యూరిటీని ప్లేయర్లకు కల్పిస్తున్నారు. ఎలైట్ కమాండోలు రౌండ్ ది క్లాక్ పహారా కాస్తున్నారు. ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. మన టీమిండియా తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న యూఎస్ఏతో ఆడనుంది. ఈ టోర్నీలోని ప్రతీ ఇండియన్ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7:00 గంటలకు ప్రారంభం కానుండగా, టాస్ 6:30 గంటలకు పడుతుంది. ఈ మ్యాచ్‌లన్నింటినీ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా చూడవచ్చు. అలాగే, జియో సినిమా , హాట్‌స్టార్ యాప్స్‌లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది. ఫైనల్ మ్యాచ్ మార్చి 8న అహ్మదాబాద్‌లో జరగనుంది. ఇప్పటికే రెండు సార్లు కప్పు కొట్టిన టీమిండియా, ముచ్చటగా మూడోసారి వరల్డ్ కప్ కొట్టి రికార్డ్ క్రియేట్ చేయాలని చూస్తోంది.

# గాయంతోనే జ్వెరెవ్‌ను చిత్తు చేసిన అల్కరాజ్!



మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026లో టెన్నిస్ ప్రపంచం ఓ అద్భుతమైన పోరాటాన్ని వీక్షించింది. టెన్నిస్ ఫ్యాన్స్ దశాబ్దాల పాటు గుర్తుంచుకునే అద్భుత ఘట్టం రోడ్ లేవర్ ఎరీనాలో ఆవిష్కృతమైంది. స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్కరాజ్, జర్మనీ దిగ్గజం అలెగ్జాండర్ జ్వెరెవ్‌ల మధ్య 5 గంటల పాటు సాగిన మెగా వార్‌లో అల్కరాజ్ విజేతగా నిలిచాడు. తొడ, నడుము గాయంతో విలవిల్లాడుతున్నా ఏ మాత్రం పట్టువదలకుండా పోరాడి తన కెరీర్లో మొదటిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో కార్లోస్ అల్కరాజ్ తీవ్రమైన నొప్పితో కోర్టులోనే కుప్పకూలాడు. ఆయనకు మెడికల్ టైమ్-అవుట్ ఇవ్వడంపై జ్వెరెవ్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు. కండరాలు పట్టివేస్తే టైమ్-అవుట్ ఇవ్వకూడదనే నిబంధనను ఆయన గుర్తు చేశాడు. అయితే అల్కరాజ్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆట కాసేపు నిలిచిపోయింది. తొలి రెండు సెట్లను 6-4, 7-6(5)తో గెలుచుకున్న అల్కరాజ్‌కు, గాయం తర్వాత జ్వెరెవ్ గట్టి పోటీ ఇచ్చాడు. తర్వాతి రెండు సెట్లను టై-బ్రేకర్లలో గెలిచిన జ్వెరెవ్ మ్యాచ్‌ను నిర్ణయాత్మక ఐదో సెట్‌కు తీసుకెళ్లాడు. ఐదో సెట్‌లోనూ జ్వెరెవ్ 3-1తో ముందంజలో ఉన్నప్పుడు అల్కరాజ్ కథ ముగిసిందని అందరూ భావించారు. కానీ కాలికి బ్యాండేజీతోనే సింహంలా పోరాడిన అల్కరాజ్.. వరుస గేమ్ పాయింట్లతో 7-5తో చివరి సెట్‌ను కైవసం చేసుకుని మ్యాచ్‌ను ముగించాడు. వచ్చే ఆదివారం జరగబోయే ఫైనల్‌లో అల్కరాజ్ విజయం సాధిస్తే, టెన్నిస్ చరిత్రలో అత్యంత పిన్న వయసులో ‘కెరీర్ గ్రాండ్ స్లామ్’ (నాలుగు ప్రధాన టైటిల్స్ గెలవడం) పూర్తి చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. ఓపెన్ ఎరాలో ఘనత సాధించిన ఎనిమిదో ఆటగాడిగా ఆయన నిలుస్తారు. ఫైనల్‌లో అల్కరాజ్, నొవాక్ జకోవిచ్ లేదా యానిక్ సినర్‌తో తలపడనున్నారు. ఆదివారం మెల్‌బోర్న్ పార్క్ ఓ సరికొత్త చరిత్రకు సాక్షిగా నిలవబోతోంది.



# ఆకాశమే హద్దుగా చెలరేగిన అమన్ ఖాన్

రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌లో సిక్సర్ల వర్షం కురుస్తోంది. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు ఒక అదిరిపోయే శుభవార్త అందింది. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే సీఎస్‌కే స్టార్ ఆల్ రౌండర్ అమన్ ఖాన్ తన ప్రతాపం చూపిస్తున్నాడు. రాజస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో పుదుచ్చేరి తరపున ఆడుతున్న ఈ 29 ఏళ్ల ఆటగాడు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మైదానం నలుమూలలా సిక్సర్ల మోత మోగిస్తూ విధ్వంసకర శతకాన్ని బాదాడు. రంజీ ట్రోఫీ 7వ రౌండ్ లో భాగంగా రాజస్థాన్, పుదుచ్చేరి జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ లో ఒక సంచలన ఇన్నింగ్స్ నమోదైంది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ జట్టు కేవలం 168 పరుగులకే కుప్పకూలింది. అనంతరం ఇన్నింగ్స్ ప్రారంభించిన పుదుచ్చేరి జట్టుకు ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అమన్ ఖాన్ కొండంత అండగా నిలిచాడు. క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే రాజస్థాన్ బౌలర్లపై విరుచుకుపడ్డ అమన్, కేవలం 76 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. మొత్తం 87 బంతులు ఎదుర్కొన్న అతను 118 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, ఏకంగా 10 భారీ సిక్సర్లు ఉండటం విశేషం. ప్రస్తుత రంజీ సీజన్లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్ గా అమన్ ఖాన్ రికార్డు సృష్టించాడు. ఈ అద్భుతమైన ఫామ్ ఐపీఎల్ 2026 కి ముందు చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కొండంత బలాన్నిస్తోంది. ఐపీఎల్ 2026 వేలంలో సీఎస్‌కే ఇతడిని కేవలం రూ.40 లక్షల కనీస ధరకు దక్కించుకుంది. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించిన అమన్ ఖాన్, అప్పట్లో పెద్దగా రాణించలేకపోయాడు. కానీ ఈసారి ధోనీ సేనలో చేరాక అతని ఆట తీరు పూర్తిగా మారిపోయిందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, అమన్ ఖాన్ ప్రయాణం ఎప్పుడూ పూలబాటలా సాగలేదు. గత నెలలో విజయ్ హజారే ట్రోఫీలో జార్ఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఒక అత్యంత చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఆ మ్యాచ్‌లో 10 ఓవర్లు వేసిన అమన్ ఏకంగా 123 పరుగులు సమర్పించుకున్నాడు. పురుషుల లిస్ట్-ఏ క్రికెట్ చరిత్రలో ఒక బౌలర్ అత్యధిక పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి. ఆ చేదు జ్ఞాపకాన్ని మరిచిపోయేలా ఇప్పుడు రంజీల్లో బ్యాట్‌తో సమాధానం చెప్పడం అతని పట్టుదలకు నిదర్శనం. బౌలింగ్‌లో ధారాళంగా పరుగులు ఇస్తున్నాడన్న విమర్శలు ఉన్నప్పటికీ, బ్యాటింగ్‌లో అమన్ ఖాన్‌కు ఉన్న రా పవర్ అతడిని మ్యాచ్ విన్నర్‌గా మారుస్తోంది. ఫినిషర్‌గా ధోనీకి ఒక మంచి ఆప్షన్ దొరికినట్లేనని సీఎస్‌కే అభిమానులు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. పుదుచ్చేరి జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 349 పరుగులు చేసి భారీ ఆధిక్యం సాధించడంలో అమన్ ఇన్నింగ్స్ కీలకంగా మారింది. రాబోయే ఐపీఎల్ సీజన్లో అమన్ ఖాన్ ఏ మేరకు రాణిస్తాడో వేచి చూడాలి.



# ఆస్ట్రేలియా ఓపెన్ 2026 విజేతగా ఎలైనా రైబకినా

## తొలి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను ముద్దాడిన రైబకినా

ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ 2026 మహిళల సింగిల్స్ విజేతగా కజకిస్థాన్ స్టార్ ఎలైనా రైబకినా నిలిచింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 4-6, 6-4, 4-6 తేడాతో ఐదో సీడ్ ఎలైనా రైబకినా చేతిలో ఓటమిపాలైంది. అద్వితీయమైన ప్రదర్శనతో వరల్డ్ నెంబర్ వన్ సబలెంకాకు షాకిచ్చిన ఎలైనా రైబకినా కెరీర్‌లో తొలి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను ముద్దాడింది. ఓవరాల్‌గా ఎలైనా రైబకినాకు ఇది రెండో గ్రాండ్‌స్లామ్. అంతకుముందు వింబుల్డన్ 2022 టైటిల్ గెలిచింది. తాజా విజయంతో ఆస్ట్రేలియా ఓపెన్ 2023 ఫైనల్లో సబలెంకా చేతిలో ఎదరైనా పరాజయానికి రైబకినా ప్రతీకారం తీర్చుకుంది. ఆస్ట్రేలియా ఓపెనర్ 2026 విజేతగా నిలిచిన ఎలైనా రైబకినాకు రూ.25 కోట్ల 25 లక్షల రూపాయల ప్రైజ్‌మనీ లభించింది. ఈ గెలుపుతో రైబకినా తన కెరీర్ బెస్ట్ ర్యాంకింగ్ నెంబర్ 3కి చేరుకోనుంది. సుమారు 2 గంటల 18 నిమిషాల పాటు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో ఎలెనా రైబకినా పై చేయి సాధించింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో ఒక దశలో రైబకినా 0-3తో వెనుకంజలో నిలిచింది. దాంతో సబలెంకా విజయం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ రైబకినా నేలకు కొట్టిన బంతిలా పుంజుకొని వరుస గేమ్‌లు గెలిచి సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించిన రైబకినా 37 నిమిషాల్లోనే 6-4తో గెలిచింది. రెండో సెట్‌లో సబలెంకా పుంజుకోవడంతో పోరు హోరాహోరీగా మారింది. 55 నిమిషాల పోరాటం తర్వాత 6-4తో సబలెంకా రెండో సెట్ కైవసం చేసుకుంది. దాంతో నిర్ణయాత్మక మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. అత్యంత ఉత్కంఠగా సాగిన ఈ సెట్‌లో రైబకినా వెనుకంజలో నిలిచినా.. పట్టు విడవకుండా పోరాడి 46 నిమిషాల్లో సెట్‌ను కైవసం చేసుకోవడంతో పాటు తొలి టైటిల్‌ను ముద్దాడింది. ఈ ఓటమిని తట్టుకోలేకపోయిన సబలెంకా తన సీట్లో కూర్చొని వెక్కి వెక్కి ఏడ్చింది. మూడో సెట్‌లో 3-0తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ మ్యాచ్ చేజారడాన్ని ఆమె తట్టుకోలేకపోయింది. ఇప్పటి వరకు నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన సబలెంకా.. మరో నాలుగు ఫైనల్లో ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో ఒక సెట్ కూడా కోల్పోకుండా విజయాల పరంపర కొనసాగించిన సబలెంకాకు రైబకినా బ్రేక్ వేసింది. 2001, 2002 ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఛాంపియన్ అయిన జెన్నిఫర్ కాప్రియాటి చేతుల మీదుగా రైబకినా టైటిల్ అందుకుంది.

# పల్లెటూరి అమ్మాయిగా ఫిరయా అబ్దుల్లా భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్

'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది.ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా






చెబుతోంది. ఒకవైపు పల్లెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.

## అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి నటి శృతిహాసన్ భావోద్వేగం



కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజెంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.



## పల్లెటూరి అమ్మాయిగా ఫిరయా అబ్దుల్లా భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్

'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది.ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు పల్లెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.



## నా రాజకీయ ప్రవేశం ప్రభావం పడుతుందనుకున్నా జన నాయగన్ విడుదలపై నటుడు విజయ్

విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.